# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది: 23-11-2005 బుధవారము ఉదయము గం.10.30ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది:15-11-2005.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

<u>ఎ జెం డా</u>

**1/356** -ది.27-10-2005 గురువారము ఉదయం గం.10.30 ని॥లకు మరియు ది.28-10-2005 శుక్రవారము ఉదయం గం.10.30ని॥ లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/357**- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు

3/358- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 19వ డివిజన్ మున్సిపల్ కాలనీ కస్తూరి బాయి పేటలో 11 మంది అలాటీలు స్థలము ఖరీదు చెల్లించి రిజిస్ట్రేషను కోరియున్నారు. అందుగల టెన్‌మెంట్స్ అన్నియు 1977వ సంవత్సరములో నగరపాలక సంస్థచే నిర్మించబడియున్నవి. సదరు ఒక్కొక్క ఇంటి నిర్మాణమునకు అయిన ఖర్చు రూ.6844/- లు, స్థలము ఖరీదు చెల్లించని వారి వద్ద నుండి స్థలము ఖరీదు మరియు సదరు ఇంటి అద్దెలు యీ రోజు వరకు అలాటీల నుండి వసూలు చేయుటకుగాను కౌన్సిలు వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన ఆమోదమునకు యుంచడమైనది. (G2-24578/2004)
(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.351, తేది; 28-10-2005 నందు పరిశీలనార్థము వాయిదా వేయడమైనది)

4/359-కృష్ణా జిల్లా ఎ.కొండూరు మండలంలో గల రామచంద్రాపురం జిల్లా పరిషత్ హైస్కూలులో సెకండరీ గ్రేడ్ అసిస్టెంటుగా పని చేస్తున్న శ్రీమతి టి.ఎ.పద్మజా గారు తమ కుటుంబ సభ్యులు విజయవాడలో నివశిస్తున్నట్లుగాను వారి యోగక్షేమములను చూసుకొనవలసి యున్నందున విజయవాడ నగరపాలక సంస్థ స్కులునకు బదిలీ కోరియున్నారు. వారు తమ అర్జీలో విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న శ్రీ ఎం.వి.బాపిరాజు, సెకండరీ గ్రేడ్ అసిస్టెంటు, సి.హెచ్.ఎస్.వి.ఆర్.ఎం.సి.అప్పర్ ప్రైమరీ స్కూలు వారు తమను ఎ.కొండూరు మండలమునకు బదిలీ కోరియున్నారు అని తెలుపుతూ వారి స్థానములో తమను బదిలీ చేయవలసినదిగా కోరియున్నారు.

శ్రీ ఎం.వి.బాపిరాజుగారు కూడా శ్రీమతి టి.ఎ.పద్మజా గారి స్థానములో తమను ట్రాన్స్‌ఫర్ చేయవలసినదిగా కోరియున్నారు. ఈ ట్రాన్స్‌ఫర్‌లను మ్యూచువల్ బదలీగా పేర్కొనవచ్చును.

ప్రస్తుతము అమలులో ఉన్న రూల్స్ ప్రకారము సదరు మ్యూచువల్ బదలీలను జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా ప్రభుత్వమునకు తెలియపరచుచూ వారి అనుమతి పొందిన తరువాత అమలు చేయవలెను.

కావున, ఈ మ్యూచువల్ బదలీలపై జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా ప్రభుత్వమునకు ప్రతిపాదనను పంపు విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగా కోరుతూ కౌన్సిలు వారికి వ్రాయబడిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.(ఆర్.సి.కె3-30303/2005)

**5/360** – నగరములో అన్ని ప్రదేశముల నుండి ఇంటింటి నుండి చెత్త చెదారము సేకరించుటకుగాను నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగమునకు ఈ క్రింది వస్తువులు అవసరమై యున్నవి :

1. మూడు చక్రముల సైకిళ్ళు .. 80
2. పుష్ కార్ట్స్ .. 240

పై వస్తువులు కొనుగోలు చేయుటకుగాను షుమారు రూ.9,86,000/-లు ఖర్చు అగును. ఇంత పెద్ద మొత్తమును నగరపాలక సంస్థ నుండి ఖర్చు చేయుటకు బదులుగా, ఆంధ్రా బ్యాంక్, సింగ్ నగర్ వారు డ్వాక్రా గ్రూపులకు (40) ఒక్కొక్క గ్రూపుకు రెండు సైకిలు రిక్షాలు, 6 పుష్ కార్ట్స్ లోను ఇచ్చి, సదరు లోనును 24 వాయిదాలలో వాయిదా 1కి 40 గ్రూపుల మీదా (రూ.1,150 x 40 చొప్పున) రూ.46,000/-లు చెల్లించవలసి యున్నది. కాన సదరు వస్తువులు డ్వాక్రా గ్రూపుల నుండి తీసికొని సదరు గ్రూపులకు నగరపాలక సంస్థ నుండి అద్దె రూపముగా చెల్లించు పైకము నుండి మినహాయించి, సదరు సొమ్మును ఆంధ్రా బ్యాంకు వారికి చెల్లించు పద్ధతిపై చర్చించి, కౌన్సిల్ వారి ఆమోదము కోరిన ఆఫీసు సూచన చదవటమైనది.
(ఆర్.సి.యు3-35421/2005).

శ్రీ వెంకట సత్యన్నారాయణ, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

6/361 -1వ డివిజనులో మంచినీటి సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్న దృష్ట్యా మురళీనగర్, ఊర్మిళనగర్, గాంధీజీకాలనీ, సంగం రోడ్డు, లెనిన్‌నగర్, హనుమాన్‌నగర్, వెంకటేశ్వరనగర్, ఏలూరు రోడ్డులోని రింగ్‌రోడ్డు నుండి గుణదల సెంటర్ వరకు పైపుల ద్వారా మంచినీటి సదుపాయమునకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

7/362 -1వ డివిజనులో నగరపాలక సంస్థచే విధించబడు ఇంటి పన్నులు 50% ప్రజలకు మాత్రమే విధించటం జరిగినది. మిగితా వారికి కూడ ఇంటి పన్నులు విధించిన యెడల నగరపాలక సంస్థకు రాబడి కూడ పెరిగే దృష్ట్యా తక్షణం పన్నులు విధించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

8/363- 1వ డివిజన్ ప్రాంతములో ఏలూరు, రైవస్, బుడమేరు అవతలి వైపు నివసించు ప్రజలు బుడమేరు పొంగినప్పుడు వరదనీరు నిలిచిపోయి రవాణా మార్గము కూడ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురి అవుచున్న దృష్ట్యా, వెంటనే బుడమేరు వచ్చినప్పుడు అవతలి వైపు వారు ఇబ్బందులకు గురి కాకుండ ఇప్పుడున్న వంతెన స్థానములో పెద్ద వంతెన నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ జి.కోటేశ్వరరావు, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

9/364- ఊర్మిళానగర్ ప్రాంతం 1986వ సంవత్సరములో ఏర్పడింది. 20 సంవత్సరములు కావస్తున్నా నీటికి సౌకర్యాలు సక్రమముగా లేవు. ఊర్మిళానగర్ ప్రధాన రోడ్లులైన సిద్దెం కృష్ణారెడ్డి రోడ్డు, భగత్‌సింగ్ రోడ్లు (40 అడుగుల రోడ్లు) ను సి.సి.రోడ్లు వేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

10/365- న్యూ భగత్‌సింగ్ వాసుల ఇళ్ళకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. వీరిని 1997 సంవత్సరం నవంబరు నెలలో భవానీపుం, కె.ఆర్. దాల్ మిల్ ప్రాంతము నుండి కార్పొరేషన్ తీర్మానం మేరకు కాబేళా సెంటరు ప్రాంతానికి తరలించారు. కానీ వారికి ఎటువంటి గుర్తింపు కార్డులు ఇవ్వలేదు. కావున గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

11/366- లేబరు కాలనీ గత 40 సంవత్సరములుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. నేటికి మురుగు నీరు పారుదలకు డ్రైన్స్ లేవు, అలాగే 24 అంతర్గత రోడ్లు లేనందున చిన్నపాటి వర్షం వస్తే, కాలనీలో మోకాలు లోతు వర్షపు నీరు ఇళ్ళలోకి వచ్చి జన జీవనం స్తంభించిపోతుంది. అందువలన యుద్ధ ప్రాతిపదికన లేబరు కాలనీలో రోడ్లు, డ్రైన్స్ నిర్మాణానికి జనరల్ బడ్జెట్ నుండి నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి అఫ్రీన్ సుల్తానా, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

12/367- 20వ డివిజన్‌లోని అరండల్‌పేట నందు గల నగరపాలక సంస్థ ఉర్దూ అప్పర్ ప్రైమరీ స్కూలు నిర్మాణము శిధిలావస్థకు చేరుకొని పడిపోవుటకు సిద్ధముగా ఉన్నది. ఈ పాఠశాల నిర్మాణ కాలము 45 సంవత్సరములు పూర్తి అయి, ఇప్పుడున్న రోడ్డు కన్నా మూడు అడుగులు లోతులో ఉండి, వర్షా కాలములో విద్యార్థులకు చదవునకు తీవ్ర ఆటంకము కలుగుచున్నది. కావున అక్కడున్న పెంకులతో నిర్మించిన స్కూలు భవనాన్ని తొలగించి, ఆధునిక రెండు అంతస్తుల స్కూలు భవన నిర్మాణము వెంటనే జరపించవలసినదిగా ప్రతిపాదించటమైనది.

13/368- ఉర్దూ అప్పర్ ప్రైమరీ స్కూలును 10వ తరగతి వరకు అనగా పాథమికోన్నత పాఠశాల స్థాయికి అప్‌గ్రేడ్ చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది. విజయవాడ నగరములో పశ్చిమ నియోజకవర్గము మినహాయించి తూర్పు నియోజకవర్గములో మరియు పశ్చిమ నియోజక వర్గ కొంత ప్రాంతములు అనగా సింగ్‌నగర్, దేవినగర్, రామకృష్ణాపురం, కేదారేశ్వర పేట, పూర్ణనందం పేట, తదితర ప్రాంతములలో ఉర్దూ చదవుకునే విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురిఅవుచున్నారు. కావున ఈ అరండల్ పేట నగరపాలక సంస్థ యూ.పి.స్కూల్‌ని అప్‌గ్రేడ్ చేయుట వలన వారికి పాఠశాల సమీపముగా ఉండటయే కాక, తేలికైన ప్రయాణ సౌకర్యము మన పాఠశాల ద్వారా వారికి కలిగించే అవకాశమున్నదని ప్రతిపాదించుచున్నాను.

14/369- 20వ డివిజన్‌లో అన్నదాన సమాజము రోడ్డు నందు గల దోభిఖాన రిపేర్లు చేయుట మరియు అక్కడ కాలువ ఒడ్డున నిర్మించిన మెట్లును రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

15/370- 20వ డివిజన్‌లో సంజీవయ్య కాలనీ కాలువ ఒడ్డు నందు గల మెట్లు రిపేర్లు చేయుట, క్రొత్త వంతెన మొదలుకొని నెహ్రూ వీధి వరకు గల కాలువ గట్టు మెట్లు రిపేర్లు చేయుట, అవసరమైన చోట్ల మెట్లు నిర్మాంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

16/371- 20వ డివిజన్‌లో కరెంటు స్థంభము కూలిపోవుటకు సిద్ధముగా ఉన్నది. పైనున్న కనెక్షనుల వలన కొద్దిగా నిలకడగా ఉండి, గాలి వీస్తే ఊగుతున్నది. సంజీవయ్య కాలనీ పోల్ నెంబరు 52/49. కావున తక్షణమే మార్చి, క్రొత కరెంటు స్థంబము వేయుట ద్వారా ప్రమాద స్థితి నుండి ఆ ప్రాంత వాసులకు రక్షణ కల్పించవలసిందిగా, అందు నిమిత్తము తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

17/372- పాత బుడమేరు వంతెన కిరువైపుల ఫుట్‌పాత్‌లు లేక పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానుక ఫుట్‌పాత్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

18/373- గవర్నమెంట్ ప్రెస్ వంతెనపై వున్న ఫుట్‌పాత్‌ను రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను మరియు వంతెన ర్యాంపునకు మార్జిన్స్ ఏర్పాటు చేయవల్సినదిగాను ప్రతిపాదించుచున్నాను.

19/374- గవర్నమెంట్ ప్రెస్ వంతెనకు గతములో ఉన్న మెట్ల దారిని పునరుద్దరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

20/375- దేవినగర్‌లోని విద్యార్థులు చాలా మంది సింగ్‌నగర్‌లోని యం.కె.బేగ్ స్కూల్, ఇతర ప్రైవేట్ స్కూల్స్‌కు వెళుతున్నారు. వీరు దేవినగర్ నుండి సింగ్‌నగర్‌కు వెళ్ళేందుకు చుట్టు తిరిగి చాలా దూరం నడచి వెళ్ళవలసి వస్తున్నది. అధిక సమయంతోపాటు అధిక శ్రమ, ఇబ్బందులతో స్కూలుకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేవినగర్, సింగ్‌నగర్‌కు మధ్య రహదారి ఏర్పరచినట్లయితే సమయా భారం, ఇబ్బందులుండవు. కావున దేవినగర్ సింగ్‌నగర్ మధ్య రహదారి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

21/376- 1995-2000 సంవత్సర కౌన్సిల్ హయాంలో కృష్ణలంక ఫైర్ స్టేషన్ సెంటర్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయుటకు తీర్మానించి అందుకవసరమైన అంచనాలు తయారు చేసి ఆఫీసు వారు తగు చర్యలు కూడా చేపట్టారు. కావున తక్షణం నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ వెంకట సత్యన్నారాయణ, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

22/377-1వ డివిజన్‌లోని గుణదల వంతెన నుండి (రైవస్ కాలువ) మురళీ నగర్ ఎడమ వైపు బాగా దాదాపుగా 200 కుటుంబాల ప్రజలు రహదారి లేనందున, లైటింగ్ కూడ లేకపోవుట వలన తీవ్ర ఇబ్బందికి గురి కావటమే కాకుండ రైలు ప్రమాదములో చాలా మంది దుర్మరణం పాలైన దృష్ట్యా, వెంటనే రహదారిని నిర్మించి లైటింగ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

23/378- 52వ డివిజన్ న్యూ రాజ రాజేశ్వరి పేట నుండి సింగ్‌నగర్ వెళ్ళుటకు దారి సరిలేక ఆ ప్రాంత ప్రజలు చాలా బాధపడుచున్నారు. గతములో బుడమేరుపై నిర్మించిన పైపు కల్వర్టు వరదలకు పూర్తిగా పాడైనది. ప్రతిసారి బాగు చేయడము వలన, మన కార్పోరేషన్‌కి నష్టం కలుగుచున్నది. కావున బుడమేరుపై వంతన నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

24/379- విజయవాడ నగరపాలక సంస్థకి వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి కోట్ల రూపాయలలో ఆస్తి పన్ను, వాటర్ ఛార్జీల బకాయలు రావాల్సి ఉంది. ఈ సంస్థలలో రైల్వే, పోలీసు శాఖ ప్రధానమైనవి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కోట్ల రూపాయల గ్రాంట్సు, బకాయిలు పెండింగులో ఉన్నాయి. అందువల్ల వీటినన్నింటినీ ఎప్పటికప్పుడు సంబంధిత సంస్థలతో ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహించి బకాయిలు రాబట్టేందుకు క్రియాశీలకమైన అధికారితో ఒక సెల్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

25/380- శీతల పానీయాలైన కోకో-కోలా, థమ్స్-అప్ తదితర కూల్ డ్రింక్స్‌లో రసాయనిక పదార్థములు ఎక్కువగా కలుస్తున్నాయని శాస్త్రజ్ఞులు నిర్ధారించారు. ఇది ప్రజల ఆరోగ్యానికి నష్టదాయకమని చెప్పినప్పటికీ, పెద్ద పెద్ద వాణిజ్య ప్రకటనల ద్వారా ఆకర్షింప చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. అందువలన నగరములో ప్రజల అనారోగ్యానికి హేతువు అయిన బహుళ జాతి కంపెనీల పానీయాలను నిషేధించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు, శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు, శ్రీమతి కాజ సరోజ, 19వ వార్డు మరియు శ్రీమతి మురపాల సత్యవతి, 58వ వార్డు మెంబరు గార్ల ప్రతిపాదన:-

26/381- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో వివిధ డివిజనులలో ఏర్పాటు చేసిన మహిళా వికాస కేంద్రాలు సక్రమముగా కొనసాగునట్లు వెంటనే తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

27/382- రామలింగేశ్వరనగర్‌లో సుమారు 3 కిలో మీటర్ల దూరమునకు ముఖ ద్వారమైన స్క్రూ బిడ్జి దగ్గర, కాలేజి విద్యార్థులు, ఉద్యోగులు వృద్ధులు ప్రజలందరు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ బస్టాపు సౌకర్యము లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. బస్టాపు సౌకర్యాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

28/383- 14వ డివిజన్ మొత్తానికి వీధి పేర్లతో సిమెంటు దిమ్మలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

29/384- కృష్ణలంక యన్.హెచ్.-5 కనక దుర్గమ్మ వారధి అంటే నేతాజీ సుభాష్ చంద్ర బోసు వంతెన దగ్గర నుంచి బెంజి కంపెనీకి వెళ్ళే మార్గం (బెంజి సర్కిల్ వరకు) వాహనాలు ఎక్కువ స్పీడుగా షుమారు 100 కిలోమీటర్ల స్పీడుతో నడుపుట వలన అనేక యాక్సిడెంట్లు జరిగి, మరణాలు సంభవించుచున్నవి. పట్టణాలలో వాహనాల స్పీడు 24 కి.మీ. అన్నా, అది ఆచరణలో విఫలం అవడం కారణముగా ఈ క్రింది పేర్కొన్న ప్రాంతాలలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసినట్లయితే మరణాలు ఆరికట్టవచ్చును.

సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయవలసిన ప్రాంతములు:-

1. గీతానగర్ అడ్డ కట్ట దగ్గర,
2. రామలింగేశ్వర నగర్ స్క్రూ బిడ్జి దగ్గర,
3. పడమటలంక నుంచి ఫకీర్ గూడెంకు వెళ్ళే క్రాస్ రోడ్డులో.

పైన పేర్కొన్న మూడు జంక్షన్లలో ప్రమాదం జరిగితే మనిషి మరణించినట్లే. ఇప్పటికి ఎంతో మంది చనిపోయినారు. కావున ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ వేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

30/385- బాలాజీ నగర్ 2వ వీధిలో ఉన్న మేజర్ డ్రైయిన్ కాలువ లోతు 10 అడుగులు ఉండటం కారణముగా ప్రతి రోజు పిల్లలు, పెద్దవాళ్ళు కాలువలో పడి, కాళ్ళు, చేతులు విరుగుతున్నవి. పిల్లలు బయటకు వస్తే ఏమవుతుందోనని భయంతో ప్రజలు బాధపడుచున్నారు. కావున డ్రైయిన్ పైన 20 యం.యం. రాడ్డులతో జల్లెడలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

31/386- విజయవాడలో రేషను కోసం ఒక డివిజన్ ప్రజలు వేరే డివిజన్‌లోకి చాలా దూరం వెళ్ళి రేషన్ తీసుకోవలసిన పరిస్థితి ఉంది. చాలా దూరం వెళ్ళి రేషన్ షాపుకు వెళ్ళిన వారు సమయపాలన పాటించక వెళ్ళిన వారికి సమయం వృధా, కాళ్ళు నొప్పులు తప్ప, రేషన్ సరియైన సమయములో తీసుకోని పరిస్థితి ఉంది. కావున ఏ డివిజనులో ప్రజలకు ఆ డివిజనులోనే రేషన్ తీసుకోనేటట్లు ఏర్పాట్లు మరియు సమయ పాలన, ఖచ్చితమైన తూకం, స్టాకు వివరాలతో కూడిన సమాచారాన్ని ఇచ్చేటట్లు జిల్లా కలెక్టరు గారికి కౌన్సిల్ ద్వారా తెలియ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

32/387- రామలింగేశ్వర నగర్ బందరు కాలువ కట్టకు ఇరు వైపుల నిర్మించే రిటర్నింగ్ వాల్ వెంకట మల్లిఖార్జున స్వామి వీధి వరకు నిర్మాణం జరిగినది. మిగిలిన మునిసిపల్ లిమిట్స్ వరకు (అంటే రామలింగేశ్వర నగర్ మునిసిపల్ లిమిట్స్ వరకు) పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి వీర్ల వరలక్ష్మి, 57వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

33/388- 57వ డివిజన్‌లో నూజివీడు రోడ్డు నుండి పెట్రోలు బంకు ప్రక్కన గల రోడ్డును టవర్ లైను వరకు తారు రోడ్డు వేసి డ్రెయిన్సు కట్టవలయును. ఈ రోడ్డు బుడమేరు వరదకు కొట్టుకుపోయి దెబ్బతిన్నది కాబట్టి తక్షణమే ఈ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

34/389- 57వ డివిజన్‌లో ఎ.వి.ఎస్. రెడ్డి రోడ్డు నుండి 84వ బ్లాకు వరకు మంచినీటి పైపు లైను లేక లోగడ వున్న లైనుకు హౌస్ కనెక్షన్‌ను తీసుకొన్న వారికి కూడా నీరు అందక చాలా బాధపడుచున్నారు.

ఇప్పుడు వేరే లైను వేసిన యెడల ఇంకా చాలా మంది కొత్త కనెక్షన్సు తీసుకోవడానికి ముందుకు వస్తున్నారు. తక్షణమే ఈ లైను సర్వే చేయించి కొత్త పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

35/390- పెరుగుచున్న నగర జనాభా అవసరాల దృష్ట్యా మంచినీటి సరఫరా మెరుగుదలకు మరొక 16 యం.జి.డి., మంచినీటి ప్లాంటు నిర్మాణానికి 3 నెలల్లో ప్రాజెక్టు రిపోర్టును రూపొందించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

36/391- వినోదపు పన్నుల విధానంలో మార్పులు వలన మరియు రిజిస్ట్రేషన్ శాఖలో రిజిస్ట్రేషను ఫీజులు తగ్గింపుల వలన మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు స్థానిక సంస్థలకు వచ్చే ఆదాయం తగ్గుచున్నందున, ఆ విధంగా తగ్గే ఆదాయాన్ని స్థానిక సంస్థలకు నష్టపరిహారంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

37/392- నగరంలో వృద్ధాప్య పెన్షన్లు, దరఖాస్తు చేసిన వేలాది మంది సంవత్సరాల తరబడి ఆ పెన్షన్ శాంక్షను కాక ఇబ్బంది పడుచున్నందున అదనంగా పెన్షన్లు మంజూరు చేయాలని, పెన్షన్ మొత్తాన్ని నెలకు రూ.225/-లకు పెంచాలని, ప్రతి నెలా క్రమం తప్పకుండా పెన్షన్ చెల్లించాలని ప్రతిపాదించడమైనది.

38/393- అజిత్‌సింగ్ నగర్, పాయకాపురం ప్రాంతంలో ఎలక్ట్రికల్ క్రిమిటోరియం ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

39/394- 55వ డివిజన్‌లోని ఈ క్రింది ప్రాంతాలలో ఉన్న విద్యుత్ స్తంభాలకు కొత్త కండక్టరు వైరు ఏర్పాటు చేసి ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

1. ఆంధ్ర జ్యోతి కాలనీ:-
   1. డోర్‌నెం.43-106/1-28 సి వద్ద కొత్త స్తంభం + లైటు వేయవలెను.
   2. డోర్‌నెం.43-106/1-28 డి వద్ద కొత్త స్తంభం + లైటు వేయవలెను.
   3. డోర్‌నెం.43-106/1-26 వద్ద కొత్త స్తంభం + లైటు వేయవలెను.
   4. డోర్‌నెం.43-106/1-26 ఎ వద్ద కొత్త స్తంభం + లైటు వేయవలెను.
   5. డోర్‌నెం.43-106/1-28 ఎ వద్ద కొత్త స్తంభం + లైటు వేయవలెను.
   6. డోర్‌నెం.43-106/1-26 బి వద్ద కొత్త స్తంభం + లైటు వేయవలెను.
   7. కరెంట్ స్తంభం నెం.ఎఫ్./24కు లైటు వేయవలెను.
   8. కరెంట్ స్తంభం నెం.137/19కు లైటు వేయవలెను.
   9. అలాగే నాలుగు కొత్త స్తంభాలువేసి, నాలుగు లైట్లు వేయాలి.

2. <u>కనకదుర్గా కాలనీ</u> :-

1. 2వ రోడ్డు 3 కొత్త స్తంభాలు వేసి, 3 లైట్లు వేయాలి.
2. కనకదుర్గా కాలనీ 1వ రోడ్డులో -
   ఎ. కరెంటు స్తంభం నెం.136/89 లైటు వేయాలి.
   బి. ప్లాట్ నెం.9కు స్తంభం, లైటు వేయాలి.
   సి. డోర్ నెం.30059/బి/23జి లైటు వేయాలి.
   డి. 2 కొత్త స్తంభాలు, లైట్లు వేయాలి.
   ఇ. డోర్ నెం.43-106/1-30 వద్ద లైటు వేయాలి.
   ఎఫ్. 5 స్తంభాలకి లైట్లు వేయాలి.
3. కనకదుర్గా కాలనీ 3వ రోడ్డులో -
   ఎ. పోల్ నెం.136 స్తంభమునకు లైటు వేయాలి.
   బి. ప్లాటు నెం.29కు కొత్త స్తంభం + లైటు వేయవలెను.

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

40/395- డ్వాక్రా పొదుపు సంఘాల సభ్యులకు తక్కువ వడ్డీకి ఋణ సదుపాయం కల్పించేందుకు నగరపాలక సంస్థ యు.సి.డి. సెక్షన్ ద్వారా తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది. సంఘం యొక్క పొదుపు మొత్తము మరియు సీనియారిటీ ప్రాతిపదికగా నిర్ణయించే క్రమంలో అవకతవలకు అవకాశం లేకుండా నిర్దిష్టంగా తగు చర్యలు తీసుకోవల్సిందిగానూ, బ్యాంకర్స్‌తో మాట్లాడి తగు చర్యలు చేపట్టాల్సిందిగాను ప్రతిపాదించడమైనది.

41/396- డ్వాక్రా, సి.ఎం.ఇ.వై., కార్మికులకు పర్మినెంట్ కార్మికులకు నగరపాలక సంస్థలో ఫీల్డ్ వర్క్స్‌లో పనిచేస్తున్నా కార్మికులకు రెయిన్ కోట్లు, యు.జి.డి. విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు మాస్క్‌లు, గ్లౌజ్‌లు తదితర రక్షణ పరికరాలు అందజేయాల్సిందిగాను అందు నిమిత్తం తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

42/397- నగరపాలక సంస్థ ఉద్యోగులకు సిబ్బందికి గత కౌన్సిల్ (1995-2000) హయాంలో ఇళ్ళ స్థలాల నిమిత్తం స్థలం కొనుగోలు చేశారు. కేటాయింపు కోసం సిబ్బంది, ఉద్యోగుల వద్ద నుండి కావాల్సిన మొత్తాలను వసూలు చేసినా స్థలం కేటాయింపులు జరగలేదు. ఎంతో ఆశతో 'స్థలం' కొనుగోలుచేసి స్వంతదారులుగా అవుదామన్న భావనతో తమ జీతాల నుండి అందుకయ్యే 'వ్యయం' భరించినప్పటికీ ఇంత వరకు స్థలాలు కేటాయించక పోవడం అన్యాయం. కావున తక్షణం తగు చర్యలు చేపట్టి స్థలాన్ని కేటాయించాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

43/398- రామలింగేశ్వర నగర్‌లో వున్న హిందూ స్మశాన వాటికలో సరియైన సదుపాయములు లేక దహన సంస్కారానికి వచ్చిన వారు చాలా యిబ్బందులు పడుచున్నారు. స్మశాన వాటికకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, ప్రజలు కూర్చొనుటకు సౌకర్యాలు ఏర్పాటుచేసి స్మశాన వాటికకు ముందు భాగాన గేటు నిర్మించి అభివృద్ధిపర్చ వలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

44/399- 52వ డివిజన్ నందు శుభ కార్యాలయములను జరుపుకొనుటకు ''కమ్యూనిటీ హాలు'' మరియు ఇక్కడ నివసించు పేద ప్రజల సౌకర్యార్థం ''హాస్పిటల్'' ను నిర్మించుటకు గత కౌన్సిల్ నందు ఆమోదం తెలుపడం జరిగినది. కావున దీనిని వెను వెంటనే నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

45/400- 52వ డివిజన్ నందు గల స్కూల్‌ను విస్తరించడానికి స్కూలు ఎదురుగా ఉన్నటువంటి ఖాళీ స్థలాన్ని కార్పొరేషన్ వారు కేటాయించినట్లయితే తరగతి గదులను నిర్మించడానికి కేర్ అండ్ షేర్ వారు ముందుకు వచ్చియున్నారు. ఇక్కడ ఉన్నటువంటి తరగతి గదులు చాలక పూరి గుడిసెలో తరగతులు నిర్వహించుచున్నారు. కావున వెంటనే కార్పొరేషన్ వారు స్థలాన్ని కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

46/401– 52వ డివిజన్ రాజరాజేశ్వరి పేట నందు నివశించు బాల బాలికలకు మరియు విద్యార్థులకు అనువుగా కార్పొరేషన్ వారి స్థలములో పార్కు-ని అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

47/402– 52వ డివిజన్ నందు న్యూ రాజరాజేశ్వరి పేటలో వున్నటువంటి కామన్ సైట్‌లో యువకుల సౌకర్యార్థం వ్యాయామ శాలను నిర్మించి అందుకు తగిన సామగ్రిని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

48/403– 52వ డివిజన్ న్యూ రాజ రాజేశ్వరి పేట నందు గల కేర్ అండ్ షేర్ నగరపాలక సంస్థ ప్రాథమికోన్నత పాఠశాలను అప్ గ్రేడ్ చేసి హైస్కూల్ తరగతులను జూన్, 2006న ప్రారంభించాలని ప్రతిపాదించుచున్నాను. 7వ తరగతి పూర్తిచేసిన వారందరూ 8వ తరగతికి హైస్కూల్‌కి వెళ్ళాలంటే 3 కి.మీ. పైగా ప్రయాణం చేయవలసి ఉన్నది. స్థానిక కేర్ అండ్ షేర్ నగరపాలక సంస్థ ప్రాథమికోన్నత పాఠశాలలో 1050 విద్యార్థినీ విద్యార్థులు వున్నారు. కావున ఈ పాఠశాలను హైస్కూల్‌గా అప్-గ్రేడ్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

49/404– 56వ డివిజన్ నందు వాంబే కాలనీ యందు నివసించు ప్రజలు శుభ కార్యములను జరుపుకొనుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ప్రజల సౌకర్యార్థం వెంటనే కమ్యూనిటీ హాలును నిర్మించవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

50/405– 56వ డివిజన్‌లో కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో నడుపుచున్న స్కూలు మరియు హాస్పిటల్‌నకు కాంపౌండ్ వాలు లేని కారణంగా ఆకతాయిలు చేరి అపరిశుభ్ర వాతావరణాన్ని కలుగచేయుచున్నారు. కావున వెంటనే ఈ రెంటికీ కలిపి కాంపౌండు వాల్‌ని నిర్మించవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

51/406– 56వ డివిజన్ వాంబే కాలనీ నందు గల కార్పొరేషన్ స్కూలు నందు 7వ తరగతి వరకు నడుపబడుచున్నది. దీనిని 10వ తరగతి వరకు హైస్కూలుగా అప్ గ్రేడ్‌చేసి అదనపు తరగతులను నిర్మించవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–

52/407– నగరంలో గతంలో 136 మురికివాడలను అధికారికంగా గుర్తించి నోటిఫై చేసినారు. తదుపరి క్రొత్తగా అనేక మురికివాడలు ఏర్పడినవి. కాని వాటిని అధికారికంగా గుర్తించి నోటిఫై చేయలేదు. దీని వలన క్రొత్తగా ఏర్పడిన మురికివాడల అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుచున్నవి. కావున నగరంలో సర్వే జరిపి క్రొత్తగా ఏర్పడిన మురికివాడలను గుర్తించి నోటిఫై చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా, రెండు నెలల్లో నివేదిక రూపొందించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

53/408– నగరంలో 40 అడుగులు ఆపై వెడల్పు వున్న రోడ్లు అన్నింటి నందు యం.వి./యస్.వి. ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా వెంటనే తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

54/409– స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజనా పథకం (యస్.జె.యస్.ఆర్.వై) లో భాగంగా స్వయం ఉపాధి కొరకు వ్యక్తిగతంగాను మరియు డ్వాక్రా గ్రూపులకు సబ్సిడీలతో కూడిన ఋణాలు సకాలంలో అందించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కాజ సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:–

55/410– 19వ డివిజన్‌లో వివిధ రోడ్ల నందు వున్న భూగర్భ డ్రైనేజి పథకం పైపు లైన్లు అనేక సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినవి, అవి పూర్తిగా పాడైనవి, ప్రస్తుతం డ్రైనేజి కనెక్షన్లు పెరిగి, పైపు లైన్లు చిన్నవి కావడం వలన తరచూ బ్లాక్ అయి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ఈ క్రింద పేర్కొన్న రోడ్లలో డ్రైనేజి పైపు లైను పెద్ద సైజు పైపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను :

1. బ్రహ్మానంద రెడ్డి నగర్ 4-5 లైన్ల మధ్య వున్న అడ్డ రోడ్డు.
2. సూర్యనారాయణ వీధి.
3. కస్తూరిబాయి పేట పబ్బతి ప్రసాద్ వీధి.
4. సీతారాంపురం బాలాజీ వీధి, రంగయ్య నాయుడు వీధి.
5. బారిష్టరు వారి వీధి చివరి భాగం.

పైన తెల్పిన వీధులలో డ్రైనేజి పైపు లైను పెద్ద సైజు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**56/411-** **250** కోట్ల రూపాయల బడ్జెట్ అమలు జరుగుతున్న విజయవాడ కార్పొరేషన్ మేయరు హోదాకి తగిన విధముగా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం వున్నది. నగరానికి ప్రథమ పౌరుడు/పౌరురాలి హోదా వున్నప్పటికీ, ఆమేర కనీసం అధికారిక నివాసం లేకపోవడం విచారకరం. అందువలన నగర మేయరుకి కార్పొరేషన్ తరపున అన్ని సౌకర్యాలతో కూడిన అధికారిక నివాస భవనాన్ని నిర్మించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ డి.వి.రమణ బాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

57/412- విజయవాడ నగరపాలక సంస్థలో ప్రతి సంవత్సరము కోట్ల రూపాయల విలువైన ఇంజనీరింగ్ వర్కు్స జరుగుతున్నాయి. కాని అనేక సందర్భాలలో నిర్మాణాలు నాసిరకంగా ఉంటున్నాయి. ఇంజనీరింగ్ ప్రమాణాల ప్రకారం ఈ నిర్మాణాలు జీవితకాలం ఉండుట లేదు. ఉదాహరణకు ఒక తారు రోడ్డు వేస్తే అతికొద్ది కాలంలోనే రోడ్లు దెబ్బతిని అద్వాన్నంగా తయారు అవుతున్నాయి. అదే విధంగా సిమెంట్ కాంక్రీటు రోడ్డు కూడ వేసిన కొద్ది కాలంలోనే పాడైపోతున్న దృష్టాంతాలు ఉన్నాయి. ఇంజనీరింగ్ శాఖలో ప్రబలిన అవినీతే ఈ నాసిరకం నిర్మాణాలకి కారణం అని చెప్పవచ్చు. ప్రజలు కోట్ల రూపాయలు తమ సొమ్మును పన్నుల రూపంలో కార్పొరేషన్‌కు చెల్లిస్తుంటే ఇంజనీరింగ్ అధికారులు ప్రజలకు జవాబుదారీతనం వహించకుండా నాసిరకం నిర్మాణాలకు అవకాశం ఇవ్వడం శోచనీయం. ఇంజనీరింగ్ ప్రమాణాల ప్రకారం నిర్దేశించిన జీవతకాలం ఈ నిర్మాణాలు ఉండక పోవటం వలన మళ్ళీ మళ్ళీ లక్షల రూపాయల ప్రజాధనాన్ని పాడైపోయిన నిర్మాణాల స్థానంలో క్రొత్త నిర్మాణాలు చేయడానికి వెచ్చించాల్సి వస్తుంది. ఈ రకమైన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ల అవినీతి వలన కార్పొరేషన్ ఖజానాకు గండి పడుతున్నది. అందువల్ల ఇకపై నగరపాలక సంస్థలో చేసే వర్కుల జీవితకాలం ఎంత అనేది కూడ ప్రతి నిర్మాణము వద్ద ఆయా ఇంజనీర్లు స్పష్టంగా పేర్కొనే విధంగా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేయాలని కోరుతున్నాను.

అదే విధంగా ఇంజనీరింగ్ నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలు లోపించిన సందర్భములో సంబంధిత కాంట్రాక్టర్లని బ్లాక్ లిస్టులో పెడుతూ అక్రమ ఇంజనీరులపై తగు కఠిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

58/413- 31వ డివిజన్‌లోని కె.యల్.రావు నగర్, అంబేద్కర్ నగర్, చిట్టి నగర్, టేనరుపేటల పలు వీధులలో ఇంకను కరంటు స్తంభములు, ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయని కారణముగా చీకటి మయంగా ఉండుటచే స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు. కావున క్రింది తెల్పిన వీధులలో క్రొత్త కరంటు స్తంభాలు, ట్యూబ్ లైట్లు మంజూరు కొరకు ప్రతిపాదించుచున్నాను.

కె.యల్.రావు నగర్ 7వ లైన్ వద్ద పోల్ నెం.58/19, 58/24ల మధ్య కొత్త కరంట్ పోల్ మరియు ట్యూబ్ లైట్,

కె.యల్.రావు నగర్ 8వ లైన్‌లో పోల్ నెం.58/35 నుండి క్రొత్త పోల్ మరియు ట్యూబ్ లైట్,

చిట్టినగర్, కుమ్మరి వీధి క్రాస్ రోడ్డులలో నాలుగు పోల్స్ మరియు ట్యూబ్ లైట్లు,

చిట్టినగర్, కుమ్మరి వీధి పోల్ నెం.39/27కు ఎదురు సందులో ఉన్న ఖాళీ పోల్‌కు ఒక ట్యూబ్ లైటు

చిట్టి నగర్ పిళ్ళా సింహాచలం వీధిలో పోల్ నెం.56/16 నుండి క్రొత్త పోల్ మరియు ట్యూబ్ లైటు,

చిట్టి నగర్ నటరాజు వీధిలో క్రొత్త పోల్ మరియు ట్యూబ్ లైటు,

అంబేద్కర్ నగర్‌లోని పోల్ నెం.39/60 నుండి మూడు క్రొత్త స్తంభాలు మరియు ట్యూబ్ లైట్లు,

టేనరు పేటలోని రాములు వీధి, అచ్చమ్మ వీధి, బూస్టరు వీధి, జీవరత్నం వీధి, కాశీపతి వీధిలలో ఆరు క్రొత్త స్తంభాలు మరియు ట్యూబ్ లైట్లు వేయాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

59/414– చెత్త నుండి విద్యుత్, ఎరువు తయారుచేసే శ్రీరామ్ ఎనర్జీ సిస్టమ్స్, ఎక్సెల్ ఇండస్ట్రీస్ వలన సింగ్ నగర్, పాయకాపురం, తదితర ప్రాంతాలలో తీవ్రమైన దుర్గంధం, శబ్ద కాలుష్యం, దుమ్ము, ధూళి ఏర్పడి ప్రజారోగ్యానికి ముప్పు కలుగుతున్నందున, వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నందున తక్షణమే కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవలసినదిగాను, నివాసాల మధ్య నున్న ఈ కంపెనీలను నగరానికి వెలుపలకు దూరంగా తరలించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

60/415– అజిత్‌సింగ్ నగర్ పైపుల రోడ్డు జంక్షన్‌లో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపాదించడమైనది.

61/416– నగరంలో వివిధ ప్రాంతాలలో నివాసాలకు సమీపంలో చెత్తను నగరపాలక సంస్థ వాహనాలలో వేయడాన్ని (డంప్) నివారించుటకు తక్షణమే చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

62/417– అజిత్ సింగ్ నగర్ – డిస్నీల్యాండ్ వాంబే కాలనీ నుండి దేవి నగర్ వైపు వెళ్ళుటకు వాంబే కాలనీ వద్ద రైల్వే లైనుపై రైల్వే లెవల్ క్రాసింగ్ గేటు ఏర్పాటు చేయవలసినదిగా రైల్వే శాఖ వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:–

63/418– విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ పౌర సేవల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సిటిజన్ ఛార్టర్‌లో నిర్దేశించిన లక్ష్యాలు సక్రమంగా అమలు జరిపే విధంగా చర్యలు గైకొనాలని ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కాజ సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

64/419– 19వ డివిజన్ కర్నాటి రామమోహన రావు నగరపాలక సంస్థ స్కూలు నందు వున్న రేకుల షెడ్డు, రేకులు పగిలి వర్షా కాలం వర్షాలకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున వెంటనే రేకుల షెడ్డు తొలగించి బిల్డింగ్ నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

65/420– 19వ డివిజన్ కర్నాటి రామమోహన రావు నగరపాలక సంస్థ స్కూలు వున్న ప్రాంతంలో పేద, మధ్య తరగతి ప్రజానీకం ఎక్కువగా నివసిస్తున్నారు. ఆ ప్రాంతం దగ్గరలో ఇంగ్లీషు మీడియం స్కూల్సు లేకపోవడం వలన స్థానికులు పలు ఇబ్బందులు పడుచున్నారు. కావున వెంటనే కర్నాటి రామమోహన రావు నగరపాలక సంస్థ స్కూలు నందు 2006–2007 సం.ము విద్యా సంవత్సర ప్రారంభం నుండి ఇంగ్లీష్ మీడియం క్లాసులు విద్యా బోధన ఏర్పాటు చేయవలసినదిగాను అందులకు అవసరమైన తరగతి గదులు వెంటనే నిర్మాణం చేపట్టవలసినదిగాను కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మరియు
శ్రీ కోరాడ రామ మోహన రావు, 24వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదనలు:–

66/421– నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించబడుతున్న రాజీవ్ పార్కు నందు ప్రస్తుతం ''రోలర్ స్కేటింగ్ రింగ్'' 90 x 40 వున్నది. ఇటీవల ఈ గేమ్‌లో ఆకర్షితులవుతున్న వారి సంఖ్య పెరుగుతుంది. ఇప్పటికే 100 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు ప్రతి రోజు సాయంత్రం పూట శిక్షణ పొందుతున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో అనేక స్థానాలు సంపాదించి నగరానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెడుతున్నారు. అయితే ప్రస్తుతం రాజీవ్ పార్కులో వున్న ''రింగ్'' చాలక సంఖ్య రీత్యా యిబ్బంది పడుతున్నారు. పైగా జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల శిక్షణకు ఈ 'రింగ్' అనువైనది కాదు. కావున 'రింగ్' సైజు పెంచాల్సుంది. 120 మీ. పొడవు 60 మీ. వెడల్పు (120 x 60) గల 'రింగ్' ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాను.

నగరపాలక సంస్థ రాజీవ్ పార్కులో స్థలం కేటాయించగలిగితే 'రోలర్ స్కేటింగ్ రింగ్' నిర్మాణానికయ్యే వ్యయాన్ని కృష్ణా జిల్లా క్రీడా సంస్థ అనుబంధంగా వున్న జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులు భరించేందుకు సిద్ధంగా వున్నారు. ప్రస్తుతం పార్కులో ఫౌంటెన్ ప్రక్కనున్న ఖాళీ స్థలం ఏ రకమైనా పరికరాలు లేక ఖాళీగా వుంది. అక్కడగానీ, మరో చోటనైనా (పార్కులోనే) స్థలం కేటాయించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించుచున్నాము.

**67/422**– ప్రస్తుత **24**వ డివిజన్ అవుట్ ఫాల్ సూయజ్ నుండి వెళ్ళు మురుగునీరు నదిలోకి పైపు లైను ద్వారా గతంలోనే ఏర్పాటైంది. ఇటీవల వరదల సందర్భముగా పైపు లైను అంతా ఇసుక, మట్టితో పూడిపోయి డ్రైనేజి అంతా ఎదురువస్తూ దారి మళ్ళుతూ మార్వాడి గుడి ఘాట్, విశ్వేశ్వర ఘాట్, కోదండరామా ఘాట్‌లలోకి వెళ్ళి ఆయా ఘాట్‌లలో వున్న మంచి నీటిని 'మురుగుమయం' చేస్తోంది. పుష్కరాల సందర్భంగా పుష్కర ఘాట్‌ల మీదుగా ప్రవహించేందుకు తీసిన 'కాల్వ' మొత్తం డ్రైనేజి వెళ్ళుతూ ''పెద్ద డ్రైయిన్''గా మారుతుంది. తాత్కాలిక పరిష్కారంగా డ్రైనేజీని ప్రక్కకు మళ్ళించే ప్రయత్నం ఆయా సందర్భమునుబట్టి జరుగుతున్నప్పటికీ ఫలితం వుండటంలేదు. ప్రస్తుతం పూడిపోయిన పైప్ లైన్ స్థానే కొత్తగా పైపు లైను **3** అడుగుల దయామీటర్‌కి **100** మీటర్ల పొడవున వేయడం ద్వారా డ్రైనేజిని ప్రక్కకు మళ్ళకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాల్సిన అవసరం వుంది. అందువలన **3** అడుగుల డయామీటర్‌కి **100** మీటర్ల ఆర్.సి.సి. పైపులను వేయించేందుకు తక్షణం తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కోరాడ రామ మోహన రావు, **24**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:–</u>

**68/423**–**24**వ డివిజన్ నందు వాటర్ మెయిన్ లైన్లు లేకపోవడం వలన ఈ క్రింది ప్రాంత ప్రజలు మంచినీటి సౌకర్యము లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

1. పసుపులేటి వెంకటేశ్వర రావు గారి ఇంటి వద్ద నుండి కొంపెల్లి గోదిందరావు ఇంటి వరకు,
2. దేశం నారాయణ గారి ఇంటివద్ద నుండి పంతులమ్మ ఇంటి వరకు,
3. చౌదరి గారి ఇంటి వద్ద నుండి దేశెట్టి ఆదినారాయణ ఇంటి వరకు,

వాటర్ మెయిన్ లైన్లు వెంటనే ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, **23**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–</u>

**69/424**– విద్యాలయాలు వున్న ప్రాంతంలో విద్యార్థినీ విద్యార్థులు సంచరించే సందర్భములో ప్రమాదాలకు లోను గాకుండా ''స్పీడ్ బ్రేకర్లు'' ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**70/425**– **23**వ డివిజన్‌లో వున్న వి.ఎం. ఆర్. ఆర్.యు.పి. స్కూల్‌లో పుష్కరాల సందర్భముగా నిర్మించిన టాయిలెట్లు (మరుగుదొడ్లు) క్రుంగిపోయి ఫ్లోరింగ్ దెబ్బతినడంతో క్లాస్ రూముల వెనుక వైపు నుండి వాటర్ ఫో అవడం, అందువల్ల దుర్గంధం వ్యాపించి క్లాస్ రూమ్స్‌లో విద్యార్థినీ విద్యార్థులకు యిబ్బందిగా వుంది.

ఎ) స్టాఫ్ రూమ్స్ ప్రక్కనున్న చెట్టు గోడను పెకలించే స్థితి నెలకొనడంతో టీచర్స్ స్టాఫ్ రూమ్‌లో వుండేందుకు భయపడుతున్న స్థితి.

బి) సింటెక్స్ వాటర్ ట్యాంక్ టాయిలెట్లకు దగ్గరగా వుండటంతో టాయిలెట్స్ నుండి వస్తున్న మురుగునీరు ట్యాంకుకు దగ్గరగా ప్రవహించడంతో విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు మంచినీరు త్రాగేందుకు ఇష్టపడటం లేదు.

పై సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**71/426** – గతంలో వేసిన ఎస్.వి.ల్యాంపులు, ఎం.వి. ల్యాంపులు బల్బుల ఫిలమెంట్ దెబ్బతినడంతో వెలగడంలేదు. అనేక డివిజన్లలో ముఖ్యంగా కృష్ణలంక ప్రాంతంలో ఎక్కువ చోట్ల ఈ పరిస్థితి నెలకొంది. అధికార్లను అడిగిన సందర్భములో 'బల్బులు' రాలేదని సమాధానము వస్తుంది. కావున తక్షణం ఎస్.వి. ల్యాంపులు, యం.వి. ల్యాంపులు – బల్బులు ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించుచున్నాను.

**72/427**–నగరపాలక సంస్థ ఆధ్వర్యములో వేసిన మొక్కలు నేడు చెట్లుగా పెరిగి 'వృక్షాలు' గా 'మానులు' గా తయారవడంతో ప్రక్కనున్న డ్రైయిన్ వాల్స్ దెబ్బతింటున్నాయి. ఇళ్ళ ప్రహరీలు కూడా బీటలువారు తున్నాయి. **23**వ డివిజన్‌లో ఆ విధంగా సి.సి. రోడ్లు, డ్రైయిన్లు కూడా నాలుగైదు చోట్ల పూర్తిగా దెబ్బతిన్న వైనాన్ని దృష్టిలో వుంచుకొని వాటటిని తొలగించేందుకు హార్టీకల్చర్ శాఖ తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ పత్తి నాగేశ్వర రావు, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

73/428- భవానీపురం ఆశ్రమం రోడ్డు, సుఫల రోడ్డు మరియు బాజీ మందిర్ రోడ్లు మరియు డ్రైయిన్లు చాలా అధ్వాన్న స్థితిలో వున్నాయి. అత్యవసర ప్రాతిపదికపై రోడ్లు మరియు డ్రైయిన్ల నిర్మాణము చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

74/429- భవానీపురంలో క్రాంబే రోడ్డు నుండి హెచ్.బి. కాలనీకి వెళ్ళు మెయిన్ రోడ్లు మరియు డ్రైన్లు చాలా దుర్భర స్థితిలో వున్నాయి. కాబట్టి అత్యవసర ప్రాతిపదికపై పనుల నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

75/430- పి.ఆర్.కె. బిల్డింగ్ సెంటర్‌లో వున్న వెనిగళ్ళ వెంకటేశ్వర రావు వీధికి మధ్యలో గోడ కట్టి వున్నది. టి.పి.ఎస్. వారిచే సర్వే చేయించి సదరు సిమెంటు రోడ్డును ఎక్స్‌టెండ్ చేయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

76/431- 22వ డివిజన్‌లో గల మాధంశెట్టి సీతయ్య గారి వీధిలో డోర్ నెం.41-28-65 నుండి 73 వరకు ఉన్న ఇళ్ళ మీద నుండి కరెంటు లైన్లు వెళ్ళటం వలన ముఖ్యంగా మేడ మీదకి వెళ్ళేటప్పుడు పిల్లలకి మరియు స్త్రీలకు చాలా ప్రమాదకరంగా వుంది. కావున వాటికి యాంగ్లర్స్ వేసి వారిని ప్రమాదం నుండి కాపాడమని దానికి యాంగ్లర్స్ వేసేందుకు ప్రతిపాదించుచున్నాను.

77/432- 22వ డివిజన్‌లో గల 'రణధీవి నగర్' చివరి భాగం ''సాయి బాబా'' గుడి దగ్గర నుండి యన్.టి.ఆర్. బొమ్మ వరకు గల నివాస ప్రాంతము వారికి ఈ వరదలు వచ్చినప్పుడు కరెంటు కోతతో ఇబ్బంది పడుచున్నారు. కావున కరకట్ట పై భాగములో కుడి వైపు వుండునటువంటి నివాసులకు క్రింది భాగము నుంచి కరెంటు లైను ఏర్పాటుకు ప్రతిపాదన.

78/433- 22వ డివిజన్‌లో గల సిద్దెం కృష్ణా రెడ్డి వీధిని మెయిన్ రోడ్డుకు కలపాలని ప్రతిపాదన.

గతంలో కనకదుర్గమ్మ వారధి నిర్మాణములో ఉన్నప్పుడు ఆ సమయములో వాటర్ ట్యాంకు మరియు కాంపౌండ్ వాల్ తాత్కాలికముగా ఏర్పాటు చేసినారు. వారధి నిర్మాణము అయిన తరువాత ఇప్పటి వరకు అదే విధముగా వదిలి వేశారు. కావున వాటిని తొలగించి సిద్దెం కృష్ణా రెడ్డి వీధిని మెయిన్ రోడ్డుకు కలుపవలెనని ప్రతిపాదించుచున్నాను.

79/434- మన విజయవాడ నగరంలో మున్సిపల్ కార్పొరేటర్స్‌కు గాని, అప్లయిర్స్‌కుగాని ఉన్న ఒక్కొక్క గెస్ట్ హౌస్‌కు దాని రెంట్, క్రిందటి కౌన్సిల్ వారు రూ.250/-లుగా నిర్ణయించటం జరిగింది. దానిని రద్దు చేసిన తరువాత రూ.500/-లుగా చేసినారు. మళ్ళీ దానిని సేమ్ ఎమౌంట్‌గా అంటే రూ.250/-లకు గాని లేదా అన్ని గెస్ట్ హౌస్‌ల్లోలాగా ఇంకా తక్కువ ఎమౌంట్‌కి గాని నిర్ణయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

80/435- నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్ (కంచ్రిక కాలని) నందు పేద, మధ్య తరగతి ప్రజానీకం ఎక్కువగా నివసిస్తున్నారు. కావున స్థానిక ప్రజల అవసరాలరీత్యా వెంటనే రీడింగ్ రూమ్ నగరపాలక సంస్థ ఖాళీ స్థలములలో బిల్డింగ్ నిర్మాణముచేసి తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

81/436- 59వ డివిజన్ నేతాజీ చంద్రబోస్ నగర్ నందు ఆర్.టి.సి. బస్ స్టాపు సెంటర్ వున్నది. అక్కడి ప్రజలు బస్ ప్రయాణాలకు వచ్చేవారు వర్షాలకి, ఎండలకి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే బస్ స్టాపు కేంద్రమును నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

82/437- 59వ డివిజన్ కుందావారి కండ్రిక పాత గ్రామ ప్రాంతం నందు రోడ్డు జంక్షన్లు వద్ద కల్వర్టులు లేకపోవడం వలన మురుగునీరు తరచూ పొంగి రోడ్లపై ప్రవహించి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున, ఈ క్రింది ప్రాంతములలో కల్వర్టులు నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను :

1) కండ్రిక గ్రామం డోర్ నెం.78-2-23 వద్ద జంక్షన్ కల్వర్టు,

2) కండ్రిక గ్రామం డోర్ నెం.78-154-91 వద్ద జంక్షన్ కల్వర్టు,

3) కండ్రిక గ్రామం డోర్ నెం.78-154-97 వద్ద జంక్షన్ కల్వర్టు,

4) మరియు వివిధ ప్రాంతాలలో మరో 4 కల్వర్టులు నిర్మాణాలు,

5) నేతాజీ సుభాష్ చంద్ర బోస్ నగర్ కరెంట్ స్తంభం నెంబరు: 22/4 వద్ద ఒక కల్వర్టు నిర్మాణం చేయవలెను.

పైన తెల్పిన ప్రాంతాలలో మొత్తం 8 కల్వర్టులు వెంటనే నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

83/438 - కార్పొరేషన్ చట్టంలోని 98వ సెక్షను ననుసరించి దిగువ ప్రత్యేక కమిటీలను నియమించవలసిందిగా నూ ఆయా కమిటీల పర్యవేక్షణలో వుండవలసిన అంశాలను నిర్దేశించుటకు అన్ని కమిటీలకు రూ 10,000ల లోపు మైనరు పనులకు మంజూరు చేసే అధికారాన్ని కల్గిస్తూ అనుబంధంలో తెలిపిన బాధ్యతలు , విధులతో కూడిన

1. ఆర్థిక, ఆడిట్ కమిటి
2. సమగ్ర నగరాభివృద్ధి కమిటి
3. మంచినీటి సరఫరా భూగర్భ మురుగునీటి పధకాల కమిటి
4. విద్యావిషయక కమిటి
5. పారిశుధ్యం, ఆరోగ్యం
6. క్రీడల , ట్రాఫిక్ కమిటి
7. మురికి వాడల అభివృద్ధి కమిటి
8. మహిళాభ్యుదయ కమిటి
9. రోడ్లు, డ్రైయిన్లు, వంతెనల స్లై ఓవర్లు, భవనాల కమిటి
10. లైటింగు, పార్కుల కమిటి

పై అంశాలకు సంబంధించి గౌరవ కార్పొరేటర్లు తమ ప్రతిపాదనలను ఆ యా ప్రత్యేక కమిటీకే ముందుగా పంపించాలి. కమిటి పరిశీలన పిదప తన సిఫార్సులను కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశానికి వారి తుది నిర్ణయం కొరకు నివేదించాలి.

84/439 - ప్రస్తుతం వెహికల్ డిపో పూర్ణానందంపేటలో వుంది. ప్రతిదినం అన్ని శానిటేషన్ వాహనాలు అటు తూర్పువైపున ఆటోనగర్ వరకు ఇటు భవానీపురం వరకు అనేక కిలోమీటర్లు రాను పోను వృధాగా నడవటంతో డీజల్ వినియోగం, విలువైన సమయం వృధా అవుతుంది. దీనిని నివారించుటకు 1999లో ఆనాటి కౌన్సిలు ఆటోనగర్‌లో రెండవ వెహికల్ డిపోను ఏర్పరచుటక్కుగాను అవసరమైన షెడ్లు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించింది. పటమటలంక రామలింగేశ్వర నగర్ , గుణదల, ప్రగెరా ప్రాంతాలకు అందుబాటులోవుండి సమయం, ఇంధనం కలిసి వస్తుంది. అక్కడక్కడ సిబ్బందిని ఏర్పర్చి అవసరమైన సంఖ్యలో వాహనాలను అక్కడినుండి పరిసర ప్రాంతాలకు పంపాలి. అందుకు అవసరమైన సత్వర చర్యలు తీసికోవలసిందిగా కమీషనరుగారిని కోరుతూ రెండవ వెహికిల్ డిపో ఏర్పాటుకు ఏ నిర్దిష్ట చర్యలు తీసికొన్నారో రాబోవు కౌన్సిలు కు నివేదించవలసినదిగా ప్రతిపాదన.

85/440 – నగరంలో పలు నివాస కాలనీలలో అభివృద్ధి సంఘాలు మరియు వెల్ఫేర్ కమిటీల పేరుతో స్థానికులు వారి ప్రాంతం అభివృద్ధికి కృషి చేయటం సంతోషించదగిన విషయం. అభివృద్ధికి తమ వంతు కంట్రిబ్యూషన్ కూడా ఇస్తున్నారు. శానిటేషన్ నిర్వహణలోను, పచ్చదనం పెంచటంలోను భాగస్వామ్యం వహించుచున్నారు. స్వామి అయ్యప్పనగర్ సంఘం వ్యర్థపదార్థలతో వర్మి కంపోస్టును తయారు చేసి ఆదర్శంగా నిలిచినందుకు అభినందిస్తున్నాము. మరింతగా కాలనీలవారి సహకారం పొందుటకు గాను ''స్నేహపూరితమైన 'పోటీని నిర్వహించాలని అందుకుగాను ప్రతిసంవత్సరం ఆ యా ప్రాంతాలలో మంచినీటి సరఫరా , డ్రైనేజీ, శానిటేషన్, పచ్చదనం, రోడ్ల అభివృద్ధి , క్రీడలు మరియు మహిళాభ్యుదయ సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ వగైరా ప్రాతిపదికపై ఫస్టు, సెకండు భాగస్వామికలను ఎంపిక చేసి వాటికి ప్రాంతాల బోనస్సుగా ప్రథమ కాలనీకి రూ. 5 లక్షలు మూడవ బహుమతికి రూ. 3 లక్షలు బహుమతులను అందజేసి ఆ నిధులను కాలనీ అభివృద్ధికి వినియోగించుకొనే విధంగా ప్రోత్సహించుటకు తీర్మానించాలని ప్రతిపాదన.

86/441 – నగరంలో అన్ని ప్రాంతాలనుండి చెత్త, ఇతర వ్యర్థ పదార్థాలు తొలగించుటకు ఎక్సెల్ శ్రీ రామా ఎనర్జీ సంస్థలకు సరఫరా చేయుటకు వినియోగించుచున్న వాహనాలు , ట్రక్కులు మరియు లారీలు దాదాపు 50 వరకు వున్నాయి. వాటిలో చాలాభాగం దాదాపు 15 ఏండ్లకు ముందు కొన్నవి కావటంతో అదుగుదల పెరిగి మరమ్మత్తులకు హెచ్చు వ్యయంతో పాటు చెడిపోవటం, నిలిచిపోవడం, మరియు ఇంధన వినియోగం పెరగటం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సర్వసాధారణముగా దీర్ఘకాలం సర్వీసు చేసిన బండ్లను సర్వీసునుండి తొలగించి వాటి స్థానంలో క్రొత్త బండ్లను కొనటం అత్యవసరం. ప్రభుత్వం కూడా 15 సం.లు దాటిన బండ్లను పనికిమాలినవిగా నిర్ణయించి వాటిని తీసివేయాలని నిర్ణయించింది. కనుక ప్రస్తుతం శానిటేషన్ పనులకు వినియోగిస్తున్న 15 సం.లకు పైబడిన బండ్లను గుర్తించి వాటిని పనికిమాలినవిగా నిర్ణయం చేసి వాటి స్థానంలో క్రొత్త బండ్లను కొనటం ప్రయోజనకరమేగాక మరమ్మత్తులు, డీజిల్ వినియోగం గణనీయంగా తగ్గుతాయి.

ప్రథమ దశగా 15 సం.ల పైబడిన , 10 సం.ల దాటినా వివిధ కారణాలవల్ల ఎక్కువ మరమ్మత్తులు కోరుతున్న బండ్లను గుర్తించాలని వాటి స్థానంలో క్రొత్తవాటిని ప్రవేశపెట్టాలని ప్రతిపాదిస్తున్నాను. లారీలు , ట్రక్కులు కొనటానికి వెంటనే పెట్టుబడిగూడా అక్కరలేదు. స్టాండర్డు కంపెనీలు తక్కువ వడ్డీతో వాయిదాల పద్ధతిపై వెహికిల్స్ సప్లై చేస్తున్నాయి గనుక ఆ అవకాశాన్ని వినియోగించుకుని 2006-2007లో అవసరమైన అన్ని వాహనాలను కొనుటకు కమీషనరుగారికి ఖచ్చితమైన నివేదికను , ప్రతిపాదనలను రాబోవు కౌన్సిల్ సమావేశము ముందుంచవలసినదిగా ప్రతిపాదన.

<u>శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, **59**వ వార్డు; శ్రీమతి చెన్నూరి సుభాషిణి, **36**వ వార్డు మరియు శ్రీమతి కాజ సరోజ, **19**వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదనలు:-</u>

**87/442**- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రసూతి వైద్యశాలలందు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, ప్రతి హాస్పిటల్ నందు మహిళా డాక్టర్ల నియామకం మరియు ప్రసూతి నిర్వహణకు అవసరమైన అన్ని రకాల పరికరాలు వెంటనే ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాము.

**88/443**- నగరపాలక సంస్థలో నమోదైన పొదుపు సంఘాలన్నింటికి లింకేజి లోన్లు సౌకర్యం మరియు రివాల్వింగ్ ఫండు శాంక్షన్ చేయాలని స్వయం ఉపాధి కొరకు శానిటేషన్ తదితర ఉపాది సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాము.

శ్రీమతి కాజ సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

89/444- 19వ డివిజన్ నిమ్మతోట సెంటర్ ఇజ్జాడ అప్పలనాయుడు వీధి పైన 7వ సందు ప్రాంతము నందు కరెంటు సౌకర్యములేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే అక్కడ అవసరమైన ప్రాంతాలలో 5 కొత్త కరెంటు స్తంభములు మరియు లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

90/445- 19వ డివిజన్ నిమ్మతోట సెంటర్ ఇజ్జాడ అప్పలనాయుడు వీధి నందు రోడ్డుపై ట్రాఫిక్ అడ్డముగా వున్న కరెంటు స్తంభాన్ని వెంటనే ప్రక్కకు మార్చే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

91/446- వంట గ్యాస్ సదుపాయం లేని పేదలకు తెల్ల కార్డులపై ఇచ్చే కిరోసిన్‌ను నెలకు 8 లీటర్ల నుండి 4 లీటర్లకు తగ్గించటం అసమంజసం. అందువలన తక్షణమే గతంలో వలె నెలకు 8 లీటర్లు కిరోసిన్ ప్రతి నెలా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పౌర సరఫరాల శాఖ అధికారులను కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

92/447- నగరంలోని అన్ని పార్కులలో వాచ్‌మెన్‌లను నియమించాలని, పార్కులలో సౌకర్యాలు మెరుగుపర్చాలని ప్రతిపాదించుచున్నాను.

93/448- 59 డివిజన్‌లలోను ప్రజల ఫిర్యాదులు స్వీకరించుటకు పౌర సేవా కేంద్రాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

94/449- ప్రసూతి వైద్య శాలల నిర్వహణ అస్తవ్యస్తముగా వుండి మహిళలకు ఇబ్బందికరముగా వున్నది. గర్భిణీ స్త్రీల ప్రాథమిక వైద్య సౌకర్యం మినహా పూర్తి స్థాయిలో వైద్య సౌకర్యం లభించని స్థితి నెలకొంది. కావున సకల సౌకర్యాలతో పూర్తి స్థాయి వైద్యం అందుబాటులో వుండేలా తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

95/450- అమరజీవి పొట్టి శ్రీరాములు హైస్కూలులో ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కృషి చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది. విగ్రహం నిర్వహణకు అయ్యే వ్యయం స్థానిక వాసవీ సేవా సంఘ కమిటీ భరించేందుకు సిద్ధముగా వున్నందున విగ్రహ ఏర్పాటుకు అవసరమైన అనుమతినిచ్చేందుకు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

96/451- విజయవాడ నగరపాలక సంస్థ 36వ డివిజన్ ఫోర్‌మెన్ బంగ్లా రోడ్డు నందు నివసిస్తున్న షుమారు 30 మంది పేద కుటుంబాల వారికి ది.08-09-1999న విజయవాడ కార్పొరేషన్ వారి తీర్మానము ప్రకారము హైదరాబాద్ మున్సిపల్ అర్బన్ డెవలప్‌మెంటు డిపార్టుమెంటు వారు జి.ఓ. నెం.331 ద్వారా ది.01-07-2003న ఇళ్ళ పట్టాలు ఇచ్చుటకు పర్మిషన్ ఇచ్చినారు. ఆ యొక్క జి.ఓ. ప్రకారము ఇళ్ళ పట్టాలు ఇవ్వవలసినదిగా కార్పొరేషన్ వారికి ది.29-07-2003న విజ్ఞాపన పత్రము సమర్పించినాము. అయినా ఫలితం లేదు. కావున త్వరలో యింటి పట్టాలను ఇప్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ యస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

97/452 -స్థానిక 18వ డివిజన్ నందు వున్న సిద్దార్థ కాలనీ, బ్యాంకు కాలనీ, టెక్నికల్ నగర్, రెవిన్యూ కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైయినేజి లేకపోవుట వలన ఎ.పి.యు.ఆర్.యం.యస్. ప్రాజెక్టు, ఫేజ్-2 క్రింద స్కీము నందు అండర్ గ్రౌండ్ డ్రైయినేజి ఏర్పాటు చేయవలసి యున్నది.

ఇప్పటి వరకు విజయవాడ టూ టౌన్ ఏరియాలో గత 40 సం.ముల నుండి అండర్ గ్రౌండ్ డ్రైయినేజి వున్నది. అయిదు సంవత్సరముల క్రిందట పటమట, పటమటలంక పరిసరాలలో డ్రైయినేజి సిస్టమ్ ఏర్పాటు చేసినారు.

మధ్యలో వున్న 18వ డివిజన్ కొద్ది భాగం సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజి వెనుక వున్న 6 రోడ్లు మరియు 18వ డివిజన్‌లో సిద్దార్థ కాలేజి ఎదురుగా వున్న రెవిన్యూ కాలనీ 5 రోడ్లకు ఎ.పి.యు.ఆర్.యం.యస్. ప్రాజెక్టు ఫేజ్-2లో అండర్ గ్రౌండ్ డ్రైయినేజి పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

98/453- 18వ డివిజన్ పిన్నమనేని వారి వీధి గిరిపురము గాస్పెల్ హాల్ చర్చి కాంపౌండ్ వాల్ ప్రక్కన వున్న పబ్లిక్ కుళాయిను రోడ్డుకు ఉత్తరం వైపు వున్న కుళాయిని దక్షిణం వైపుకు, స్లమ్ ఏరియాలలో నివసించుచున్న ప్రజల సౌకర్యార్థం మార్చవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

99/454- విజయవాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ అవుట్ డోర్ స్టేడియం నందు ప్రధానముగా మూడు ద్వారములు కలిగి యున్నది. ఇందులో మహాత్మా గాంధీ రోడ్డు వైపున వున్న (దక్షిణము వైపు) గేటును మాత్రమే ప్రతి రోజు తెరుచుచున్నారు. కాని ప్రతి రోజు వందలాది మంది ప్రజల సౌకర్యార్థము వ్యాయామం మరియు వాకింగ్ చేసుకొనుటకు తూర్పు వైపు మరియు పడమర వైపు గేట్లను ప్రజల సౌకర్యార్థము ఉదయం గం.5.00 ల నుండి గం.8.00ల వరకు వ్యాయామం చేసుకొనుటకు వీలుగా స్టేడియంనకు వున్న రెండు గేట్లు తెరిపించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు.

నకలు:-మేయరు గారికి,

,, ఎక్స్-అఫిషియో మెంబర్లకు.
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, జోనల్ మేనేజర్ గారికి, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, విజయవాడ-10
,, నోటీసు బోర్డునకు.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

100/455- పటమట ప్రాంతములో ఉన్న 2,8,9,10,11,12,13 డివిజన్ల మహిళలకి హాస్పటల్ లేక ఈ ప్రాంతము వారికి చాలా ఇబ్బందిగా ఉన్నది. ఈ ప్రాంతము మహిళలకి గర్భిణి స్త్రీలకి పురుడు పోసుకొవాలి అంటే ప్రభుత్వపు హాస్పటల్ చాలా దూరముగా ఉండుట వలన గర్భిణి స్త్రీలు అనేక వ్యయ ప్రయాసలు పడవలసి వస్తున్నది. కావున 9వ డివిజనులోని మెటర్నిటీ హాస్పటల్‌లో కాన్పులకు, గర్భిణి స్త్రీలకి వైద్యం చేయటానికి లేడి డాక్టరుని నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

101/456-రామలింగేశ్వరనగర్‌లోని పటమటలంకను కలుపుతూ ఉన్న వంతెన నీటి పైపులు, డ్రైనేజి పైపులతో కుదించుకుపోయి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కావున మరోక వంతెన నిర్మాణం చేయగలరని ప్రతిపాదించుచున్నాను.

102/457-రామలింగేశ్వరనగర్ ఏరియా మాష్టర్ ప్లాన్ ప్రకారము అగ్రికల్చరల్ జోన్‌గా చూపించినారనియూ, అందువలన అక్కడ నివాసితులకు ప్లాన్లు మంజూరు అవడం లేదు. అందువలన ప్రభుత్వము అందించే అనేక విధములైన సదుపాయాలను పొందలేక పోవుచున్నారు (బ్యాంకు లోన్లు). ప్రస్తుతం రామలింగేశ్వర నగర్ మొత్తం నివాస గృహముల సముదాయముతో నిండిపోయి ఉంది. నగరపాలక సంస్థ వారు రోడ్లు, డ్రైనేజి, ఎలక్ట్రిసిటీ మొదలగు సౌకర్యాలతో అభివృద్ధి చేసినారు. ఏప్పుడో 35-40 సంవత్సరాల క్రితం తయారు చేసిన మాష్టర్ ప్లాను వలన రామలింగేశ్వరనగర్ ప్రజలు ఇబ్బందులపాలు అవుచున్నారు. కావున రామలింగేశ్వరనగర్ ఏరియాను అగ్రికల్చరల్ జోన్ నుండి రెసిడెన్సియల్ జోన్‌గా మార్చుటకు గవర్నమెంటు వారికి ప్రతిపాదనలు పంపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

103/458- విజయవాడ-3, గులాబి తోట, 4వ రోడ్డుగా పిలువబడుచున్న వీధికి "శ్రీ గణపతి స్ట్రీట్"గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

104/459- 44వ డివిజన్‌లో గల యలమంచిలి పున్నయ్య కాలనీ, ధర్మాపురం డొంక 3వ నెంబరు రోడ్డుకు "మానన్ గోపాల్ సింగ్ రోడ్డు"గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

105/460- 44వ డివిజన్‌లో గల జి.వి.యస్.శాస్త్రి పార్కు నందు స్థానికముగా ఉన్న పిల్లలు అందులో స్కేటింగ్ నేర్చుకుని అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు పొందియున్నారు. కానీ అధిక సంఖ్యలో పిల్లలు ఈ స్కేటింగ్ నేర్చుకోనుట వలన దీని యొక్క వైశాల్యం చాలక ఇబ్బంది పడుచున్నారు.

కావున, రింగు వైశాల్యాన్ని పార్కు అభివృద్ధి కమిటీ ద్వారా ఈ పనిని చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (దీని యొక్క వ్యయాన్ని వారే భరిస్తామని హామి ఇచ్చియున్నారు)

శ్రీ బి. సత్యబాబు, 37వ వార్డు మరియు
శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన:-

106/461- విజయవాడ నగరంలోని కొండ, రెవిన్యూ పోరంబోకు స్థలాల్లో గత 30 సంవత్సరాల నుండి నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి యింటి పట్టాలు ఇప్పించవలసినదిగాను, గతంలో ప్రభుత్వం యిచ్చిన పట్టాల ద్వారా బ్యాంకుల నందు ఋణ సదుపాయం కల్పించేందుకు అవసరమైన రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు యివ్వాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాము.

శ్రీమతి యం. సత్యవతి, 58వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

107/462- 59వ డివిజన్‌లో వివిధ ప్రాంతాలలో కరెంటు సౌకర్యం లేకపోవడం వలన స్థానిక ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ఈ క్రింది తెల్పిన ప్రాంతాలలో కొత్త కరెంటు స్తంభాలు మరియు లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

1. సుందరయ్య నగర్‌లో డోర్ నెం.77-150-48 వద్ద కొత్త స్తంభం మరియు లైటు ఏర్పాటు చేయవలెను.
2. పాత రాజీవ్ నగర్ ప్లాటు నెం.155 మరియు 406 వద్ద కొత్త కరెంటు స్తంభాలు మరియు లైట్లు ఏర్పాటు చేయవలెను.
3. కొత్త రాజీవ్ నగర్ వాటర్ ట్యాంకు ప్రక్క సందులో ప్లాటు నెం.915 వద్ద కొత్త స్తంభం మరియు లైట్లు వేయాలి.
4. వడ్డెర కాలనీలో 7వ నెంబరు ఇంటి దగ్గర ప్రాంతాలలో 3 కొత్త స్తంభాలు మరియు లైట్లు ఏర్పాటు చేయవలెను.

పైన తెల్పిన ప్రాంతాలలో కొత్త స్తంభాలు లైట్లు వెంటనే ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

108/463- 58వ డివిజన్ నందు ఉన్న కమ్యూనిటీ హాలు నందు ''జిమ్'' ఏర్పాటుచేసి, దానికవసరమైన పరికరాలన్నింటిని వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

109/464- మన నగరపాలక సంస్థ ద్వారా మనము ఇస్తున్న వివిధ పథకాలు (యు.సి.డి) వాటిలో ప్రధానముగా ఇన్‌కమ్ సర్టిఫికెట్‌ల అవసరనము అన్ని స్కీమ్స్‌లోకి ముఖ్యమైనది. కాని ఇప్పుడు వైట్ కార్డు సిస్టమ్ వచ్చిన తరువాత ప్రతి కుటుంబానికి వారి స్తోమతనుబట్టి పింకు కార్డుగాని లేదా వైట్ కార్డుగాని తీసుకోవటం జరుగుచున్నది.

ముఖ్యముగా ఈ స్కీమ్స్‌లో ఒక్కొక్క స్కీమ్‌కి రూ.11,000/- లు రూ.18,000/- లు మరొక స్కీమ్‌కి రూ.24,000/-లలోపు ఆదాయం ఇవ్వడమైనది. కాని ఇన్‌కమ్ సర్టిఫికెట్ మాత్రం ఇప్పుడు మండల రెవిన్యూ ఆఫీసరు కార్యాలయములో వైట్ లేదా పింగ్ కార్డు చూపిస్తేనే సర్టిఫికెట్ జారీ చేస్తున్నారు

ముఖ్యముగా వైట్ కార్డు హోల్డర్స్ ఎక్కువ మంది చదువురాని (అన్-ఎడ్యుకేటెడ్) వారు కావడం వలన వారి కార్డులో వారి ఇష్టానుసారం ఆదాయం వేయటంవల్ల ఈ స్కీమ్స్ విషయములో చాలా ఇబ్బందులు పడుచున్నారు . కావున వైట్ కార్డు హోల్డర్స్‌కి ఇన్‌కమ్ సర్టిఫికెట్ విషయములో మినహాయింపు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

110/465- 22వ డివిజన్ నందు వాటర్ మెయిన్ లైన్లు లేక పోవడం వలన ఈ క్రింది ప్రాంత ప్రజలు మంచినీటి సౌకర్యము లేక తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు.

1. మాధంశెట్టి సీతయ్య గారి వీధిలో డోరు నెం.41-28-120 గల వీధి మొత్తం మంచినీటి క్రొత్త పైపు లైను ఏర్పాటుకు ప్రతిపాదన (సిద్దెం కృష్ణా రెడ్డి వీధి).
2. గౌతమీ నగర్ 3వ లైను పూర్తిగా,
3. గౌతమీ నగర్ 2వ లైను రైట్ సైడ్ భాగం,
4. నెహ్రూ నగర్ 2వ లైను పూర్తిగా (హాస్పటల్ దగ్గర వరకు)
5. దిన్త్యాల వారి వీధి సగ భాగం,
6. తిరుమల రావు వీధి సగ భాగం.

111/466- 22వ డివిజన్‌లో గల సత్యంగారి దొడ్డి చివరి భాగం, కరకట్ట ఆనుకొని ఉన్న రోడ్డుకి గల (ప్రపోజల్) దాని చివరి భాగం నుండి వాటర్ పంపు భావి వరకు గల రోడ్డు వెడల్పు 12 అడుగులుగా ప్రపోజ్‌చేస్తూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దాసరి దాస్ ప్రకాష్, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

112/467- సి.సి.డ్రైయిన్స్ డోరు నెం.41-28/1 నుండి 'కోరె నామయ్య వీధి నుంచి ' 41-28/8 సి.పి.ఐ. పార్టీ ఆఫీసు వెనుక భాగం వరకు వెయ్యాలి అని ప్రతిపాదించుచున్నాను.

113/468- 41-28/2 నుండి 41-28/8 వరకు మెయిన్ పైప్ లైన్స్ వేయాల్సిందిగా ప్రతిపాదించుచున్నాను.

114/469- 'అండర్ గ్రౌండు డ్రైనేజి' గత కౌన్సిల్ నందు శాంక్షన్ అయినందున, పనులు ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

115/470- వాటర్ ట్యాంకు 15+16 డివిజన్‌లలో సుమారు '50' వేల మంది నివసిస్తూ ఉన్నారు. వారికి వాటర్ సరిగా ఉండటం లేదు. కనుక వెంటనే వాటర్ ట్యాంకు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

116/471- సిమెంటు గోడౌన్‌లో ఉన్నటువంటి తాడికొండ మల్లిఖార్జునరావు హై స్కూల్‌లో క్రింద ఉన్నటువంటి నాపరాళ్ళు పగిలి పోయినవి. కావున రిపేర్లు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ సామంతపూడి నరసరాజు, 46వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

117/472- ముత్యాలంపాడు శ్మశాన వాటిక గతములో నివాసములకు దూరముగా ఉండేది. ప్రస్తుతము ఈ శ్మశానవాటిక చుట్టూ నివాసాలు రావటము వలన ఊరి మధ్యలో ఉండటము వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుచున్నారు. ఈ శ్మశానవాటిక ఉన్న స్థలము సుమారు 1000 గజాల కన్నా ఎక్కువ లేదు. ఇంత చిన్న స్థలములో మృత దేహాలను పూడ్చటము వలన మృత శరీరము ఖండనము కాకుండానే అవయవములు బయటపడి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. కావున ఈ శ్మశానవాటికలో మృత దేహములను దహనముచేసే ప్రక్రియ మాత్రమే కొనసాగించుటకు, భూమిలో పూడ్చిపెట్టే విధానాన్ని నిలుపుదల చేయవలసినదిగాను, మృత దేహాన్ని పూడ్చటం నిషేధిస్తూ ఒక బోర్డు ఏర్పాటు చేయవలసినదిగాను, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా శ్మశానవాటికను ఈ ప్రాంతములో అభివృద్ధిపరచుటకు అదనముగా ఈ పరిసరాలలో ప్రభుత్వానికి సంబంధించిన భూములు గాని లేక ప్రయివేటు వారి భూములను ఎక్వైషన్ ద్వారా సేకరించుట గాని చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

118/473- ముత్యాలంపాడు జి.యస్.రాజు రోడ్డు నందు ఏలూరు కాలువ ప్రక్కన్న గతములో కర్మలు నిర్వహించుకొనుటకు కర్మల భవనము ఉండేది. జి.యస్.రాజు రోడ్డు వెడల్పు చేసినప్పుడు సదరు కర్మల భవనము తొలగించుట జరిగినది. కర్మల భవనము తిరిగి నిర్మించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగాను, అందుకు అనువైన ప్రదేశమును, అంచనాలను తయారు చేసి కౌన్సిలు ముందు ఉంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

119/474- నగరము నందలి అన్ని కాలనీల యందు, మరియు రోడ్డు మార్జిన్‌ల యందు చెట్లను పెంచుటకు విస్తృత చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

120/475- విజయవాడ నగరములో సమగ్రంగా "రక్షిత మంచి నీరు సరఫరా" చేయుటకు తగు ప్రణాళిక రూపొందించి కౌన్సిలు ముందుంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

121/476- విజయవాడ నగరములో సమగ్రంగా "అండర్ గ్రౌండు డ్రైనేజి" ఏర్పాటు చేయుటకు తగు ప్రణాళిక రూపొందించి కౌన్సిలు ముందుంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

122/477-రాణిగారితోట (చలసాని నగర్) వాసులు అనగా ప్రస్తుత 15,16 డివిజన్ల నివాసులు ఇళ్ళ స్థలాలకు, ఇళ్ళకు పట్టాలివ్వాల్సిందిగా కోరుతూ అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించినా, ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదు. గత కౌన్సిల్ (1995-2000) సంవత్సరము తీర్మానాని కనుగుణంగా పట్టాలివ్వాల్సిందిగా అక్కడి ప్రజలు కోరుతున్నప్పటికీ గత ప్రభుత్వం స్పందించకపోగా కేసులు కూడా బనాయించిన నేపధ్యాన్ని చూశాం. ఇప్పటికైనా స్పందించి ఈ ప్రాంతవాసులకు పట్టాలు మంజూరు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

123/478- 23వ డివిజన్‌లో గతంలో సూచించే 'యారోపోల్స్' పడిపోయి వీధుల పేర్లు తెలియని స్థితి నెలకొంది. అదేవిధంగా వాటి పైన డోరు నెంబర్లు ప్రారంభం, ఆఖరు తెలిపే విధముగా కూడా ఆ పోల్స్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మల్లికా బేగం, 40వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

124/479- 40వ డివిజన్‌లోని మౌలానా ఆజాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఉర్దూ హైస్కూలు గత 50 సంవత్సరముల నుంచి నడుపబడుతున్న కృష్ణాజిల్లాలోనే ఏకైక ఉర్దు ఉన్నత పాఠశాల. ఈ పాఠశాల యందు విజయవాడ నగరములోని విద్యార్ధులేకాక చుట్టు ప్రక్కల ప్రాంతాలైన గంగూరు, నిడమానూరు, కొండపల్లి, ఆగిరిపల్లి, సింగ్‌నగర్, నున్న మొదలగు సుదూరు ప్రాంతాల విద్యార్థులతో పాటు, గుంటూరు జిల్లా తాడేపల్లి, పెనుమాక, మంగళగిరి మొదలగు ప్రాంతాల నుంచి వచ్చి విద్యార్థులు చదువుకొనుచున్నారు.

ఈ పాఠశాల ప్రతి సంవత్సరం 7వ తరగతి, 10వ తరగతి ఫలితాలలో పురోగాభివృద్ధి సాధిస్తూ వస్తున్నది. 2002వ సంవత్సరములో కార్పోరేషన్ స్కూళ్ళలో 3వ స్థానము, 2003వ సంవత్సరములో 2వ స్థానము, 2004వ సంవత్సరములో 4వ స్థానము మరియు 2005వ సంవత్సరములో 95 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రములో ఉర్దూ మీడియం పాఠశాలలోకెల్ల ప్రధమ స్థానము పొంది రెండు బంగారు పతకాలను పొందినది మరియు 7వ తరగతిలో గత 5 సంవత్సరములలో 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తూ వస్తున్నది. ఈ విధంగా ఫలితాలలో అత్యంత మెరుగుదల సాధిస్తున్నందు వలన విద్యార్థుల సంఖ్య పెరుగుతూ ఉన్నది. కొన్ని తరగతులలో 80

మంది విద్యార్థులు ఉండటం వలన వారు చిన్న గదులలో చాలా అవస్థలు పడుచున్నారు. కనుక, ఆ తరగతులను 2 సెక్షన్‌లుగా విభజన చేయు పరిస్థితులు ఉన్నాయి. పాఠశాల అదనపు తరగతి గదుల కొరతతో సతమతమవుతున్నది. ఈ పరిస్థితులలో గతములో మే నెల 2005వ సంవత్సరములో 5 గదుల నిర్మాణము కొరకు ఎస్టిమేషన్ జరిగినది. కాని, ఇంతవరకు నిర్మాణము ప్రారంభముకాలేదు. కనుక, వెంటనే దానికి సంబంధించిన వాస్తవ పరిస్థితిని తెలియజేస్తూ నిర్మాణమునకు సంబంధించిన పనులను ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

125/480- మౌలానా అజాద్ ఉర్దూ పాఠశాల యందు ఫిజికల్ సైన్స్, నేచురల్ సైన్స్, ఇంగ్లీషు, డ్రిల్లు, డ్రాయింగు, పోస్టులు అనేక సంవత్సరముల నుండి ఖాళీగా ఉన్నవని తెలుస్తున్నది. ఈ పోస్టులు భర్తీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు, శ్రీమతి మురపాల సత్యవతి, 58వ వార్డు, శ్రీమతి కాజ సరోజ, 19వ వార్డు మరియు శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గార్ల ప్రతిపాదనలు:-

126/481- కుటుంబ ప్రధాన సంపాదనాపరుడైన భర్త చనిపోయిన వితంతువులకు ప్రయోజనం చేకూర్చే జాతీయ కుటుంబ ప్రాయోజిత పథకం(యన్.యఫ్.బి.యస్) లబ్ది కొరకు ధరఖాస్తులు చేసుకున్న అర్హులకు ఆర్థిక సహాయం వెంటనే అందించాలని, ఆ పథకం అమలుకై అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించుచున్నాము.

127/482- గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం కొరకు ఆర్థిక సహాయం అందించే జాతీయ ప్రసూతి ప్రయోజనా పథకాన్ని కొనసాగించాలని, అదే విధముగా ప్రభుత్వము, మున్సిపల్ ఆసుపత్రులలో ప్రసవించిన వారికి ఆర్థిక సహాయం అందించే "సుఖీభవ" పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీ స్త్రీలకు ఆర్థిక సహాయం వెయ్యి రూపాయాలకు పెంచుతూ ప్రభుత్వం వారు జారీ చేసిన ఉత్తర్వులను పట్టణ, నగరపాలక సంస్థ ప్రాంతాలకు కూడా వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించుచున్నాము.

శ్రీ బొడ్డు అప్పలనాయుడు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

128/483- 15,16వ డివిజన్లకు సంబంధించి ఇప్పటికి బోరు ద్వారా మంచినీటి సరఫరా జరుగుచున్నది. ఇందువలన గృహావసర కనెక్షన్లు తీసుకొనుటకు ప్రజలు ఆసక్తి చూపుట లేదు. ఈ రెండు డివిజన్లలో సుమారు 30 వేల మంది జనాభా కలరు. కనుక ఈ ప్రాంతమున రాబోవు అవసరములను దృష్టిలో ఉంచుకుని ఒక మంచినీటి ట్యాంక్ (రిజర్వాయర్) నిర్మాణము చేయవలసినదిగాను, అందుకు అగు వ్యయము జనరల్ బడ్జెట్ నుండి ఖర్చు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

129/484- 52వ డివిజన్ న్యూ రాజ రాజేశ్వరి పేటలో గల కేర్ అండ్ షేర్ స్కూల్ ఎదురుగా గల స్థలములో బస్టాప్ నిర్మాణము కొరకు అనుమతిని కోరుతూ, ఈ బస్టాప్ నిర్మాణమునకు అయ్యే ఖర్చును స్వర్గీయ ఉరిపీటి శివ నాగరాజు యాదవ్ కుటుంబీకులు భరించుటకు ముందుకు వచ్చినందున, నిర్మాణమునకు అనుమతిని ఇవ్వటంతోపాటు సదరు బస్టాప్‌నకు సి.పి.ఐ. నాయకులు "స్వర్గీయ ఉరిపీటి శివ నాగరాజు యాదవ్ జ్ఞాపకార్థముగా నిర్మించిన బస్టాప్" అని నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఎస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

130/485- విజయవాడ నగర కార్పొరేషన్ పరిధిలో గత 4 సంవత్సరములుగా వివిధ విభాగాలలో కాంట్రాక్టు పనులు పూర్తి చేసిన లేబర్ కాంట్రాక్టు కో-ఆపరేటివ్ సొసైటిలకు రావలసిన ఇ.యం.డి.లను యం-బుక్కులు కనిపించుట లేదని సంబంధిత అధికారులు కుంటి సాకులు చెప్పుచూ కాలయాపన చేయుచున్నారు. కావున వర్క్ ఆర్డర్స్ కాని, ఎస్టిమేషన్ ఫైలు ఆధారంగా ఇ.యం.డి.లను లేబర్ కాంట్రాక్టు కో-ఆపరేటివ్ సొసైటి లన్నింటికి త్వరగా ఇప్పించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

131/486- 18వ డివిజన్ గిరిపురం పంపింగ్ స్టేషన్ ప్రక్కన ఉన్న కమ్యూనిటీ హాలులో గత కొంత కాలముగా మలేరియా డిపార్టుమెంట్ డిస్పెన్సరికి కేటాయించినారు.

ఆ మలేరియా డిస్పెన్సరిలో మలేరియా పేషంట్లు కాని అక్కడ ఉన్న సిబ్బందికి కాని కూర్చోవటానికి గాని ఈ నాటికి ఫర్నిచర్ కేటాయించలేదు. ప్రజలకు తీవ్ర అసౌకర్యముగా ఉన్నది. అంతే కాకుండ, ఆ కమ్యూనిటీ హాలు నందు విధ్యుత్తు సౌకర్యము కూడా లేదు. కావున ఫర్నిచర్ మరియు విధ్యుత్తు సౌకర్యము కలుగచేసి ప్రజల ఇబ్బందిని తీర్చగలరని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి అన్నే ప్రసన్న, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

132/487- 4వ డివిజన్ బెత్లెహామ్ నగరు నందు గతములో ఏర్పాటు చేసిన వాటరు లైను, మెయిన్ లైన్ పూర్తిగా పాడై పోవుట చేత వాటరు కలుషితమై పోవుచున్నది. కావున వెంటనే వాటరు పైపు లైను మొత్తమును వెంటనే మార్చి క్రొత్త లైను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

133/488- 45వ డివిజన్ పప్పుల మిల్లు ఎదురు రోడ్డు నుండి పుట్ట రోడ్డుకు వెళ్ళే రోడ్డు డోరు నెం.21-15-8/D అప్పలనాయుడు గారి ఇల్లు దగ్గర చాలా పల్లముగా నుండి నీరు, బురద నిలిచి, రోడ్డు బాగా గుంతలు పడినందున ఈ రోడ్డులో మెటల్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

134/489- 45వ డివిజన్ సాయిబాబా కాలనీలోని బెవర రాము రోడ్డు పాడైపోయినందున మెటల్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

135/490- 45వ డివిజన్‌లో భావి వీధి చివర (రైల్వే ట్రాక్ ప్రక్కన) కళ్యాణ మండపం రోడ్డు, డోరు నెం.21-17/1-20-2, పి.వేణు గోపాలరావు ఇంటి ప్రక్కన్న మెటల్ రోడ్డు నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

136/491- 45వ డివిజన్ నేతాజి రోడ్డుకు ఎదురుగా నున్న రోడ్డు (కె.రవి కుమార్ ఇల్లు దగ్గర) మెటల్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

137/492- 45వ డివిజన్‌లో గద్దె వెంకట్రామయ్య నగరపాలక సంస్థ పార్కు ఎదురు రోడ్డుకు మెటల్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

138/493- 45వ డివిజన్‌లో పటేల్ రోడ్డు, 2వ క్రాసు రోడ్డును మెటల్ రోడ్డు నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

139/494- 45వ డివిజన్‌లో నేతాజీ రోడ్డు, 2వ లైనుకు డోరు నెం.21-12-91/3, సుభాష్ చంద్ర విద్యాలయం దగ్గర (వి.వి.సుబ్బారావు గారి ఇంటి దగ్గర) మెటల్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

140/495- 45వ డివిజన్‌లో పసుపుతోట 5వ లైనులో డోరు నెం. 21-9/5-7A, ఆర్.వెంకటేశ్వరరావు ఇంటి రోడ్డు (పార్కు వెనుక ప్రక్క) మెటల్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

141/496- 45వ డివిజన్‌లో పసుపుతోట 6వ లైనులో డోరు నెం. 21-9/5-14B, జె.నరశింహరావు ఇంటి రోడ్డు ( పార్కు వెనుక ప్రక్క ) మెటల్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

142/497- 45వ డివిజన్‌లో రాజీవ్ గాంధీ వీధి, సాయిబాబా కాలనీ, 7వ లైనులో శ్రీ గణేష్ విద్యా విహార్ రోడ్డును మెటల్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోగంటి విమలకుమారి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

143/498- పారిశుద్ధ్య పనిచేస్తూ 5 సంవత్సరములు పూర్తి చేసిన వారికి వాంబే కాలనీలో ఇళ్లు కేటాయించాలని ప్రతిపాదించుచున్నాను.

144/499-డ్రయినేజి కనెక్షన్ ఇచ్చిన తరువాత ప్రైవేట్ మేయింటెనెన్సు అని, కార్పోరేషన్ మెయింటెనెన్సు అని బేధము లేకుండా అంతా కార్పొరేషన్ క్రిందకు తీసుకొనిరావాలి అని ప్రతిపాదించుచున్నాను. దీని వలన ప్రజలకు చెప్పడము వీలు కావడములేదు.

145/500-డ్రయినేజీ శుభ్రముచేయు యంత్రములు విజయవాడ కార్పొరేషనులో కేవలం 2 మాత్రమే ఉన్నాయి. కనీసము వాటి సంఖ్యను 5కు పెంచగలరని ప్రతిపాదించుచున్నాను.

146/501- లింకు రోడ్డులో అపార్టుమెంట్స్ పర్మిషన్ ఇచ్చేటప్పుడు ఆ రోడ్లలో ఉన్న డ్రయినేజీ, మంచినీటి పైపులైన్లు కెపాసిటీ పరిగణలోనికి తీసుకొని పర్మిషన్ ఇచ్చుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, వాటర్ వర్క్సు ఇంజనీరు, టౌన్ ప్లానింగ్ అధికారులతో ఒక కమిటీ వేసి, ఆ కమిటీ పర్యవేక్షణలో అన్ని వసతులు కలవు అన్ని సంతృప్తిచెందిన తరువాత షర్మిషన్‌లు ఇస్తే ప్రజలు మౌళిక సౌకర్యాలకు ఇబ్బందులు పడరని కోరుచూ ప్రతిపాదించుచున్నాను

శ్రీ ముసునూరి సుబ్బారావు, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

147/502- 2వ డివిజన్ పాత పంచాయితీ ఆఫీసు ఏరియాలో మరియు ఇ.యస్.ఐ. హాస్పిటల్ బస్ స్టాపు సెంటరులలో రోడ్డు వెడల్పు చేసినందున, ఇప్పుడు ఉన్న లైటింగ్ సరిపోవడం లేదు. కావున, పైన పేర్కొన్న రెండు సెంటర్లలో హై మాస్ట్ లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

148/503- 2వ డివిజన్ పరిధిలో, ఈ క్రింది ఏరియాలలో వీధి దీపాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను :

1. కరెన్సీ నగర్‌లో 8 వీధి దీపాలు వేయవలెను.
2. శ్రీరామ చంద్ర నగర్‌లో 3 లైట్లు వేయవలెను.
3. నాగార్జున నగర్‌లో 2 లైట్లు వేయవలెను.
4. కామినేని నగర్‌లో 6 లైట్లు వేయవలెను.
5. మహానాడు రోడ్డు చివర డొంక రోడ్డులో 6 లైట్లు వేయవలెను.

6. ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీలో 6 లైట్లు వేయవలెను.

పై ఏరియాలలో కొన్ని చోట్ల స్తంభాలు, కొన్ని చోట్ల కండక్టరు వైర్లు లేనందున, వెంటనే ఏర్పాటు చేసి లైట్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

149/504- 2వ డివిజన్ హరిజనవాడలో గల దళిత శ్మశాన వాటిక నందు పిచ్చి మొక్కలతో, గుంటలతో నిండిపోయి లోపలకు వెళ్ళే పరిస్థితి లేదు. కనుక పిచ్చి మొక్కలు కొట్టించి, గుంటలను మట్టితో మెరక చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

150/505-ఇ.యస్.ఐ. హాస్పిటల్ ఎదురుగా గల హిందూ శ్మశాన వాటికలో కూడా పిచ్చిమొక్కలను కొట్టించి, ఏరియా మొత్తం శుభ్రం చేయించి, కూలిపోయిన కొంత భాగం ప్రహరీ గోడను కట్టించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

151/506- 2వ డివిజన్ కరెన్సీ నగర్ తిరుమల కళ్యాణ మండపము ప్రక్కన గల మన ఖాళీ స్థలములో కమ్యూనిటీ హాలు కట్టుటకు అప్పటి కమీషనరు గారు అనుమతించి అంచనాలు తయారు చేయించినారు. కమీషనరు శ్రీమతి వి.ఉషారాణి గారి సూచన మేరకు 30 శాతం కంట్రిబ్యూషను కట్టుటకు కాలనీ అసోసియేషను వారు డబ్బును సిద్ధం చేసినారు. కావున వెంటనే అనుమతించి కంట్రిబ్యూషను కట్టించి కమ్యూనిటీ హాలు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

152/507- 2వ డివిజన్ ఇ.యస్.ఐ. హాస్పిటల్ గేటు ఎదురుగా గల హిందూ శ్మశాన వాటికలో ఎలక్ట్రికల్ క్రిమిటోరియంను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

153/508- 2వ డివిజన్ భారతీ నగర్, 5వ క్రాస్ రోడ్డులోని కార్పోరేషన్ వారి స్థలములో పార్కుని అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

154/509- 2వ డివిజన్ ఎ.పి.ఐ.ఐ.సి.కాలనీలో కార్పోరేషన్ వారి స్థలములో జిమ్‌ను ఏర్పాటు చేసి, మిగిలిన స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

155/510- 2వ డివిజన్ కరెన్సీ నగర్‌లో కార్పోరేషన్ వారి స్థలములో ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయవలసినగా కోరుతూ, ఇందుకు అవసరమయిన భవనాన్ని కట్టించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ నడకుదటి సుబ్బరాజు, 12వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

156/511- 12వ డివిజన్‌లోని పటమటలంక నుండి రామలింగేశ్వర నగర్ లోకి వచ్చేందుకు ప్రస్తుతము ఉన్న వంతెన ఇరుకుగా ఉండి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. వంతెన కిరు వైపుల ఒక వైపు మంచినీటి పైపు లైన్ మరోక వైపు డ్రైనేజి పైపు లైను ఉండటంతో "రహదారి" మరింత కుచించుకు పోయింది. అదే విధముగా ఆ వంతెన పాతది కావటం వలన రిపేర్లుకు గురి కావటం, పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా ప్రస్తుతము వంతెన చాలక పోవడం లాంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రక్కనే వేరొక వంతెన నిర్మాణానికి అంచనాలు రూపొందించి తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

157/512- 12వ డివిజన్‌లో స్థానికంగా మత్స్య వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబములు 50 వరకు ఉన్నాయి. గతం నుండే వృత్తికి ఏ విధమైన ఇబ్బంది లేకుండా మార్కెటింగ్ సౌకర్యము కల్పించాల్సిందిగా స్థానిక మత్స్యకారులు వివిధ రూపాలలో విజ్ఞప్తులు చేసిన ఫలితంగా, గత కౌన్సిల్ హాయంలో మార్కెట్ నిర్మించబడినది. ఈ మార్కెట్‌లో అధికారికముగా ఏర్పడిన ఫిషర్‌మెన్ సొసైటీ గత 15 సంవత్సరముల నుండి సక్రమముగా నిర్వహించబడుతుంది. ఆ సొసైటీ సభ్యులుగా ఉంటే వృత్తి చేసుకుంటు జీవిస్తున్న మత్స్య కారులే మార్కెటింగ్ కోసం ఇబ్బంది పడుతున్నారు. కావున ఆ 50 కుటుంబముల మత్స్యకారులకు మార్కెట్‌లో మొదటి నాలుగు ఖానాల్లో ఉన్న 28వ బ్లాక్‌ను వీరికి ఏ విధమైన ఆక్షన్ లేకుండా కనీస డిపాజిట్ కట్టించుకోవటం ద్వారా కేటాయించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

158/513- 36వ డివిజన్ గాంధీ బోమ్మ సెంటర్ నుండి పెద సత్తార్ రోడ్డు బైపాస్ రోడ్డు బ్రిడ్జి వరకు కరెంట్ స్తంభములకి ఉన్న ట్యూబు లైట్లు వెలుతురు సక్రమముగా ఉండుట లేదు. ఈ రోడ్డు మార్గం కొత్తూరు తాడేపల్లి, వెలగలేరు తదితర గ్రామాలకి వెళ్ళేవారు ప్రతి నిత్యం ఈ రోడ్డు నుండి ప్రయాణం చేయడం జరుగుతుంది. లైటింగ్ సరిపోక తరచూ ప్రమాదాలు జరుగుచున్నవి. కావున పై తెల్పిన ప్రాంతాలలో ఉన్న కరెంట్ స్తంభములకి మెర్క్యూరీ ల్యాంపులు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ రామాయణపు శ్రీనివాసరావు, 11వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

159/514- 11వ డివిజన్‌లో గల జె.డి.నగర్‌లో 2వ క్రాస్ రోడ్డు దాని ఎడమ క్రాస్ రోడ్డు కల్వర్టు చివరి వరకు రబ్బీష్ మరియు మెటల్ రోడ్డు వేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

160/515- 11వ డివిజన్ ఎలక్ట్రిసిటీ కాలనీలోని 7వ రోడ్డు మెయిన్ డ్రైయిన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజి పూర్తయినవి. కావున సి.సి.రోడ్డు వేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

161/516- ఎలక్ట్రిసిటీ కాలనీలోని 9,10 క్రాస్ రోడ్సుకు ఓపెన్ డ్రైయిన్ ఒక సైడ్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

162/517- 11వ డివిజన్‌లోని జె.డి.నగర్ మెయిన్ రోడ్డు చివర గల చివరి బిట్టులో ఓపెన్ డ్రైయిన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కు పూర్తయినవి. కావున సి.సి.రోడ్డు కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కునుకు రాజ శేఖర్, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

163/518- నగరపాలక సంస్థ నందు గల వివిధ స్విమ్మింగ్ పూల్స్ నందు ఇటివల అధికముగా రుసుములు వసూలు చేయుచున్నారని తెలిసినది. అన్ని స్విమ్మింగ్ పూల్స్ నందు లైఫ్ మెంబర్ షిప్‌ను కూడా రద్దు చేసినట్లుగా తెలిసినది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ క్రింది సూచించిన విధంగా రుసుములు వసూలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

| | | |
|---|---|---|
| 1. | అన్ని స్విమ్మింగ్ పూల్స్ నందు లైఫ్ మెంబరు షిప్ | రూ.7000/- |
| 2. | పెద్దలకు ప్రవేశ రుసుము | రూ.1000/- |
| 3. | 12 సంవత్సరములలోపు వారికి | రూ. 500/- |
| 4. | నెలవారి రుసుము పెద్దలకు | రూ. 150/- |
| 5. | నెలవారి రుసుము 12 సంవత్సరములలోపు వారికి | రూ. 75/- |
| 6. | ప్రయివేటు వారికి ఒక్క రోజుకు అద్దె | రూ.2000/- |

శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

164/519-రైతు బజారు దగ్గర బందరు రోడ్డు నుండి నాల్గువ టౌన్ పోలీసు స్టేషన్ మీదుగా గేస్ట్ హౌస్ రోడ్డు మరియు స్టేట్ గేస్ట్ హౌస్ వరకు అవుట్ ఫాల్ డ్రైయిన్ (కాలువ) నిర్మించివలెను. డ్రైయిన్ లేక పోవటం వలన వర్షము వచ్చినప్పుడు నీరు పోవు మార్గము లేక రోడ్లన్నీ మునిగి పోవుచున్నవి. కావున డ్రైను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

165/520-కాళేశ్వరరావు రోడ్డులో గుడ్ మార్నింగ్ టిఫిన్ సెంటరు దగ్గర, మ్యూజియం రోడ్డు, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదురుగా, నవరంగ్ సినిమా హాలు ఎదురు, కుండీ దగ్గర మరియు బీసెంట్ రోడ్డు నందు, ఏలూరు రోడ్డు నుండి జె.డి.హాస్పిటల్ రోడ్డు వరకు సైడు డ్రైయిను అంచులు విరిగి పోయినవి. కావున వాటిని రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

166/521- ఏలూరు రోడ్డు విస్తరణలో రవీంద్ర కూల్ డ్రింక్సు పొడవున సైడు కాలువ నిర్మించబడలేదు. అందువలన ఏలూరు రోడ్డు దక్షిణం వైపున ఉన్నటువంటి సైడు కాలువను పెన్ కార్నర్ వరకు తీసుకొని వచ్చి బీసెంట్ రోడ్డు పడమర సైడు కాలువలోనికి కలిపినారు. అలా చేయటము వలన వర్షము వచ్చినప్పుడు ఏలూరు రోడ్డు సైడు కాలువ (పెద్దది) లోని బురదతో కూడిన మురికి నీరు, బీసెంటు రోడ్డు పల్లము అవటము వలన బీసెంటు రోడ్డులోనికి ప్రవేశించుచున్నది. నీరు తగ్గిన తరువాత బురద నల్లగా పేరుకొని విపరీతమైన దుర్గంధము వచ్చుచూ, కస్టమర్లను షాపు యజమానులను, పాదచారులను చాలా ఇబ్బందులు పెట్టుచున్నది. కావున ఏలూరు రోడ్డు సైడు కాలువ నుండి బీసెంటు రోడ్డు సైడు కాలువను విడదీయవలెనని ప్రతిపాదించుచున్నాను.

167/522-దేవి ఆయిల్ మిల్ రోడ్డులో, ఏలూరు రోడ్డు నుండి విష్ణువర్ధనరావు వీధి వరకు కాళేశ్వర రావు రోడ్డు నుండి ప్రకాశం రోడ్డు వరకు రోడ్డు పాడైనది. కావున రోడ్డు నిర్మించవలెనని ప్రతిపాదించుచున్నాను.

168/523-కాట్రగడ్డ వారి వీధి, మరియు మద్దులపల్లి వారి వీధిలోని అండర్ గ్రౌండు డ్రైనేజీ పైపులు పూర్వపు నాటివి కావటం వలన మట్టితో పూడిపోయి నీరు సరిగ్గా వెళ్ళక ఇండ్లవారు డ్రైన్‌లు సైడు కాలువ లోనికి పెట్టియున్నారు. కావున పైపులు సరిచేసి డ్రైన్‌లు అండర్ గ్రౌండు డ్రైనేజీ లోనికి కలుపవలెనని ప్రతిపాదించుచున్నాను.

169/524- సివిల్ కోర్టు దగ్గర, రైతు బజారు దగ్గర, రెహిమాన్ పార్కు వెనుక మరియు వెంకటేశ్వరరావు వీధిలో యూరినల్స్‌లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుచున్నారు. కావున యూరినల్స్ ఏర్పాటు చేయవలెనని (నిర్మించాలని) ప్రతిపాదించుచున్నాను.

శ్రీ నడకుదిటి సుబ్బరాజు, 12వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

170/525- రామలింగేశ్వర నగర్‌లో వున్న శ్మశాన వాటికకు వాచ్‌మెన్ లేకపోవుట వలన శ్మశాన వాటికలోనికి పందులు, కుక్కలు గేదలువచ్చి అపరిశభ్ర వాతావరణం కలిగించుచున్నవి. మరియు శ్మశాన వాటికను పబ్లిక్ ట్యాప్, లైటింగ్ ఏర్పాటు చేయవలెను. భౌతికకాయం వెంట వచ్చిన వారు వర్షానికి తలదాచుకోవటానికి రేకుల షెడ్డు, పరిశుభ్రత కొరకు గ్రీనరీ ఏర్పాటు మరియు ప్రహారీ గోడ ఎత్తు లేనిచోట ప్రహరి ఏర్పాటు చేయించవలెను. ఈ శ్మశానము పటమట, పటమటలంక, రామలింగేశ్వర నగర్ ప్రాంత ప్రజలు ఎక్కువగా ఉపయోగించుచున్నారు, కావున దీని అభివృద్ధికై ప్రతిపాదించటమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

171/526-పాత రాజ రాజేశ్వరి పేట, కంసాలి పేట, న్యూ రాజ రాజేశ్వరి పేట ప్రజలకు సింహాద్వారమైన ర్యాంప్ మృత్యు కుహరంగా మారింది. వాహనములు దిగేటప్పుడు ర్యాంపు సరి అయిన వెడల్పు లేని కారణముగా ప్రమాదాలను నిలయముగా మారింది. అందువలన తక్షణమే యుద్ధ ప్రాతిపదికపైన ర్యాంప్ వైడనింగ్ చేసి ప్రమాదాలను నివారించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

172/527-లక్ష మంది పైబడి నివశిస్తున్న సింగ్‌నగర్, పాయకాపురం తదితర ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ్ ఎనర్జీ సిస్టమ్స్, ఎక్సెల్ ఫ్యాక్టరీల నుండి వెలువడుతున్న దుర్గంధం ముప్పును కలుగచేస్తుంది. దీనివలన పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. ప్రజల ఆరోగ్యము కాపాడవలసిన నగరపాలక సంస్థ కాలుష్య నివారణకు తగిన చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడాలేవు. జనావాసాల మధ్య ఉన్న ఈ కంపెనీల నుండి వెలువడే దుర్గంధాన్ని నివారణకు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

173/528-మన విజయవాడ నగరములో ఒన్ టౌన్ ప్రాంతములలో ఎక్కువగాను, టూ టౌన్ కొన్ని ప్రాంతములలో భౌగోళికముగా ఏర్పడిన కొండ ఏరియాలో కొన్ని వేల మంది ప్రజలు నివశించు చున్నారు. ఈ కొండ ప్రాంతముల పై భాగములలో నివశించుచున్న ప్రజలు వివిధ రకములుగా (పాములు, తేళ్ళు వల్లగాని మరియు ఇతర రకముల కారణముగా) ప్రాణాపాయము కలుగుటకు అవకాశము ఉన్నది. దీనిని కొంత నివారించుటకు మనము ముందు జాగ్రత్త చర్యగా మన విజయవాడ నగరములో ఉన్న కొండ పై భాగమునకు పోవు అన్ని వీధుల పైభాగము నందు ఉన్న ట్యూబ్ లైట్లను యస్.వి.ల్యాంప్స్‌గా మార్చి వారికి కొంత సౌకర్యము కలిగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

174/529-పాత పోస్టాఫీస్ ప్రక్కన ఉన్న వేమూరి వారి సందు ( బ్రాహ్మణ వీధి నుండి పైన అడ్డ రోడ్డు వరకు) ఉన్న డ్రైన్ పూర్తిగా పాడై పోయినందున, డ్రైన్ పునర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

175/530-38వ డివిజన్‌లో ఉన్న దూది ఫ్యాక్టరీ సందు అడ్డ రోడ్డునకు మెయిన్ లైను నుండి సబ్ లైన్ (మంచి నీటి సరఫరాకు) వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఎస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

176/531- 18వ డివిజన్ లబ్బీపేట తెంటు గౌరయ్య వీధి చివర పబ్లిక్ కుళాయిలను ప్రజల సౌకర్యార్థము తెంటు గౌరయ్య వీధి మధ్యలోకి మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

177/532- ప్రజల ఆరోగ్యాన్ని, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛంధ సేవా సంఘాల సహకారముతో పబ్లిక్ హెల్త్ సెంటర్స్ నగములో పలు కేంద్రాలలో నడుపబడుతున్నవి. ప్రజలకు మరింత చేరువ అయ్యేటట్లుగా పబ్లిక్ హెల్త్ సెంటర్స్ ప్రమాణాలు పెంచాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బొడ్డు అప్పలనాయుడు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

178/533- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన సూయజ్ ప్లాంట్ సమీపాన గల 50 ఎకరముల విస్తీర్ణములో గల గడ్డిని కోసుకొనుటకుగాను, సంవత్సర కాలమునకుగాను జరిగిన బహిరంగ వేలములో పాటదారులు సిండికేట్అయి 5 లక్షల రూపాయాలకుగాను కేవలం 1,42,000 లకు మాత్రమే నిర్ణయించినట్లుగా తెలిసినది. వార్తా పత్రికలందు కూడ అవకతవకలు జరిగినట్లుగా వార్తలు వచ్చినవి. కావున లోగడ నిర్వహించిన బహిరంగ వేలమును రద్దుచేసి తరిగి 50 ఎకరములకు విడి విడిగా బహిరంగ వేలము నిర్వహించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మల్లిక బేగం, 40వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

179/534- కాళేశ్వరరావు మార్కెట్ వద్ద గల సులభా కాంప్లెక్స్ వలన విపరీతమైన దుర్వాసన వెలువడుతున్నట్లు వ్యాపారస్థులు మరియు కొనుగోలు చేయటానికి వచ్చే ప్రజలు అనేక విజ్ఞప్తులు చేయుచున్నారు. ఇచ్చట ఉన్న సులభా కాంప్లెక్స్ వలన అంటు వ్యాధులు ప్రభలటానికి అవకాశములు కలవు. కావున అచ్చట ఉన్న సులభా కాంప్లెక్స్ తొలగించి, ప్రత్యామ్నామును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ముసునూరి సుబ్బారావు, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

180/535- 2వ డివిజన్ కరెన్సీ నగర్లో ఈ క్రింది వీధులకు ఏ విధమైన పేర్లు పెట్టబడి యుండలేదు. స్థానికుల అభ్యర్ధన మేరకు పేర్లు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1) 48-11-3/3 నుండి 48-11/8-6/1 వరకు గల వీధికి .. ఘంటా కృష్ణమూర్తి వీధి
2) 48-11/4-1 నుండి 48-11/4-7A వరకు గల వీధికి .. సంకా వారి వీధి.
3) 48-11/3-3/1 నుండి 48-11/8-6A వరకు గల వీధికి.. పిల్లి సుబ్బన్న వీధి.

**ది.23-11-2005 బుధవారము ఉదయము గం.10.30 ని॥ లకు జరుగు**
**సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

181/536-విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని భవానీపురం నందు డయేరియా వ్యాప్తి చెంది చాలా మంది బాధపడుచున్నారనియూ, 12 మంది హాస్పిటల్లో చేరినారనియూ ది.15.6.2004 నుండి ది.18.6.2004 వరకు వివిధ దిన పత్రికలలో వార్త ప్రచురించినప్పటికి సంబంధిత శానిటరి ఇన్స్పెక్టర్ గారు అధికారులకు తెలియపరచలేదు.

నగరపాలక సంస్థ అధికారులు ముందుగా శానిటరి ఇన్స్పెక్టర్లు అందరికీ డయేరియా వ్యాధిపై తగు చర్యలు తీసుకోమని హెచ్చరించినప్పటికీ 3వ డివిజన్ శానిటరి ఇన్స్పెక్టరు అయిన శ్రీ యం.యస్.సి బోసు గారు ఎటువంటి చర్యలు తీసుకొనకపోవుటచే డయేరియా వ్యాప్తి చెందుట వలన, వారికి క్రమ శిక్షణా చర్యలలో భాగముగా ఒక వార్షిక ఇంక్రిమెంట్ శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేయుచూ ది.9.5.2005న ఉత్తర్వులు జారీ చేయడమైనది.

శ్రీ యం.యస్.సి.బోసు, శానిటరి ఇన్స్పెక్టరు తన అర్జీ నందు సదరు భవానీపురం ఏరియా తన డివిజన్ పరిధిలోనికి రాకపోయినప్పటికీ తన డివిజను నందు ముందు జాగ్రత్తగా అన్ని రకముల చర్యలు తీసుకొన్నాననియూ, సదరు వ్యాధి ప్రక్కన వున్న గొల్లపూడి పంచాయితీ పరిధిలోని ఖాళీ స్థలములలో నీరు నిల్వ వుండుటచే వచ్చినదని తెలియజేయుచూ తనకు విధించిన శిక్షను రద్దు చేయవలసినదిగా కోరినారు.

శ్రీ యం.యస్.సి.బోసు, శానిటరి ఇన్స్పెక్టరు గారి అర్జీపై తగు నిర్ణయము తీసుకొను నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.యన్1- 34407/2004).

182/537-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు 1999 పే రివిజన్పై ఎనామలీస్ కమిటీ వారి సిఫారస్సుల మేరకు స్పెషల్ పే అండ్ అలవెన్సులు రివైజు చేయుచూ జి.ఓ (పి) నెం.511, ది.11.6.2004 నందు ఉత్తర్వులు జారీ చేసినారు.

పైన పేర్కొనిన జి.ఓ.నందు టైపిస్టులకు స్పెషల్ పే అండ్ అలవెన్సులు రూ.130/- ల నుండి రూ.140/- లకు అనగా నెలకు రూ.10/- ల చొప్పున రివైజు చేసినారు.

కావున, ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తము మరియు సదరు జి.ఓ.నందు ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోనికి వచ్చునట్లుగా జారీ చేసినందున సదరు జి.ఓ. ది.11.06.2004 నుండి అమలు చేయుటకుగానూ ఆఫీసు వారు కోరుచున్న నోటు చదవటమైనది. (ఆర్.సి-సి1-32022/2005)

183/538-విజయవాడ నగరపాలక సంస్థ వారి తీర్మానము నెం.75, ది.27.10.2005 (28-10-2005) నందు పే-రివిజన్ కమీషన్ సిఫార్సుల ననుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన రివైజ్డు పే స్కేల్సు, డి.ఏ., సి.సి.ఏ.లకు సంబంధించిన ఉత్తర్వులు రికార్డు చేయుచూ అమలుపర్చుటకు తీర్మానించినారు.

తదుపరి పే-రివిజన్ కమీషన్ సిఫార్సుల ననుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన రివైజ్డు పే-స్కేల్సుకు అనుబంధముగా ఈ దిగువ తెల్పిన ప్రభుత్వ ఉత్తర్వులను కౌన్సిలు ఆమోదము కొరకు ఉంచడమైనది.

1. జి.ఓ.(పి) నెం.230 ఫైనాన్స్ (పి.సి.1) డిపార్టుమెంటు, తేది.15.9.2005 - ఇంటి అద్దె ఎలవెన్సు.
2. జి.ఓ.(పి) నెం.231 ఫైనాన్స్ (ఎఫ్.ఆర్.1) డిపార్టుమెంటు, తేది.16.9.2005 - పెటర్నిటీ లీవు.
3. జి.ఓ.(పి) నెం.232 ఫైనాన్స్ (ఎఫ్.ఆర్.1) డిపార్టుమెంటు, తేది.16.9.2005 - ఆర్జితపు సెలవు నగదుగా మార్చుకొనుటకు.
4. జి.ఓ.(పి) నెం.239 ఫైనాన్స్ (పి.సి.2) డిపార్టుమెంటు, తేది.26.9.2005 - ఇంటి అద్దె రికవరీ.
5. జి.ఓ.(పి) నెం.241 ఫైనాన్స్ (పి.సి.2) డిపార్టుమెంటు, తేది.28.9.2005 - ఆటోమేటిక్ అడ్వాన్సుమెంటు స్కీమ్.
6. జి.ఓ.(పి) నెం.248 ఫైనాన్స్ (పెన్షన్.1) డిపార్టుమెంటు, తేది.4.10.2005 - పింఛనుదారులకు శాంక్షన్ ఆఫ్ డియర్‌నెస్ రిలీఫ్.
7. జి.ఓ.(పి) నెం.249 ఫైనాన్స్ (పి.యన్.1) డిపార్టుమెంటు, తేది.4.10.2005 - పెంచిన గ్రాట్యూటీ.
8. జి.ఓ.(పి) నెం.259 ఫైనాన్స్ (టి.ఏ.) డిపార్టుమెంటు, తేది.15.10.2005 - స్పెషల్ పే టు టైపిస్టులకు మొదలగునవి.

కావున, పైన తెల్పిన ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయుటకు మరియు అమలుపర్చుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.సి1-47020/2005)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

184/539- నగరపాలక సంస్థలో పనులు చేసియున్న కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లింపు విషయములో నగరపాలక సంస్థకు ఉన్న ఆర్థిక వెసులుబాటును దృష్టి యందుంచుకొని కాంట్రాక్టర్లకు ఆంధ్రా బ్యాంకు, లబ్బీపేట మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గాంధీ నగర్ వార్ల నుండి తమ బిల్లులో 70 శాతం లోను ఇప్పించే విధముగా సదరు లోనుకు అగు వడ్డీ, కాంట్రాక్టర్లు కట్టుకునే విధముగా నగరపాలక సంస్థ గ్యారంటీ ఇచ్చుటకు కమీషనర్ గారికి అధికారమిస్తూ లోగడ కౌన్సిల్ వారు ది.14-09-2000న తీర్మానము నెం.250 నందు తీర్మానము చేసియున్నారు. బ్యాంకు వారు ప్రస్తుత కౌన్సిల్ నుండి తీర్మానము కోరియున్నారని ది.22-11-2005న గల లేఖ నందు ది విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వారు కోరియున్నారు. కాన లోగడ పద్ధతిని కొనసాగించుటకు కమీషనర్ గార్కి అధికారము యిచ్చుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.బి2-16113/2000).
(ది.14-09-2000 గల తీర్మానము నెం.250 జతపర్చడమైనది.)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.23-11-2005 బుధవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్**

సంతాప తీర్మానములు :-

1) భారతదేశ మాజీ రాష్ట్రపతి మాన్యశ్రీ కె.ఆర్.నారాయణన్ గారు ది.09-11-2005న మృతి చెందినారు. వారు దేశానికి చేసిన సేవలను అభివర్ణిస్తూ ఆయన జీవిత కాలంలో అనేక అత్యున్నత పదవులను చేపట్టి, రాష్ట్రపతిగా, ఉప రాష్ట్రపతిగా దేశానికి వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడుతూ ఆయన మృతికి తీవ్ర సంతాపాన్ని తెలుపుతూ వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఈ కౌన్సిల్ తెలియజేస్తూ తీర్మానించడమైనది.

2) కేంద్ర మంత్రిగా చేసి సేవలందించిన శ్రీ మధు దండావతే (మాజీ రైల్వే మినిస్టర్) గారు ది.12-11-05న మృతి చెందినారు. వారి మృతికి తీవ్ర సంతాపాన్ని తెలుపుతూ వారియొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఈ కౌన్సిల్ తెలియజేస్తూ తీర్మానించడమైనది.

3) సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు నగరపాలక సంస్థకు ఇంతకు క్రితము 10వ డివిజన్‌నకు కార్పొరేటర్‌గా పనిచేసిన శ్రీ మహ్మద్ నూరుల్లా ఆకస్మికంగా ది.21-11-05న మృతి చెందినారు. ఆయన మృతికి తీవ్ర సంతాపాన్ని తెలుపుతూ వారియొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఈ కౌన్సిల్ తెలియజేస్తూ తీర్మానించడమైనది.

1/356 - ధృవపర్చడమైనది.

2/357 - ప్రశ్నలు - జవాబులు

3/358 - అచ్చట నివశిస్తున్న అలాటీలు అందరూ బడుగు, బలహీన వర్గాల వారికి చెందిన వారు, కావున ఇప్పటికి వరకు వారు కట్టవలసిన అద్దెలు మినహాయించి ఇంటి నిర్మాణమునకు అయిన ఖర్చును మినహాయించి రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

4/359, 5/360 - ఆఫీసు సూచనను ఆమోదించడమైనది.

6/361 - సదరు ప్రతిపాదిత పనులు త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

7/362 - నగరము మొత్తము పరిశీలన జరిపి ఇంటి పన్ను లేని వాటికి యింటి పన్ను వేయవలసినదిగా తీర్మానించడమైనది.

8/363 - అంచనాలతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

9/364 - వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

10/365 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

11/366 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

12/367 - స్కూలు భవనము నిర్మాణము చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

13/368 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

14/369 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
15/370 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

16/371 – ప్రతిపాదన ఆమోదించుచూ తక్షణమే తగు చర్యలు తీసుకోవలసినదిగా ట్రాన్స్‌కో వారికి రిఫర్ చేయవలసినదిగా తీర్మానించడమైనది.

17/372 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

18/373 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

19/374 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
20/375 – రైల్వే గేటు వరకు రోడ్డు నిర్మాణము చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
21/376 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

22/377 – రహదారి పనులు వార్డు బడ్జెట్ నుండి చేపట్టవలసినదిగా మరియు లైటింగ్ పనులు కార్పొరేషన్ బడ్జెట్ నుండి చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

23/378 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

24/379 – తక్షణమే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయముల నుండి రావలసిన బకాయిలు వసూలు నిమిత్తం అధికారులు తగు శ్రద్ధ తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

25/380 – ప్రతిపాదిత అంశము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోనిదై వుండుట వలన ప్రతిపాదనపై తగు చర్యలు తీసుకోవలసినదిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానించడమైనది.

26/381 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

27/382 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

28/383 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

29/384 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

30/385 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

31/386 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

32/387 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

33/388 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

34/389 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

35/390 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

36/391 – పూర్తి వివరములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

37/392 – ప్రతిపాదన ఆమోదించుతూ విజయవాడ నగరంలో 10,223 మందికి వృద్ధాప్య పింఛన్లు, 639 మందికి వితంతు, 650 మంది వికలాంగులకు పింఛన్లు ఇవ్వటం జరుగుతుంది. గత సం.ము ఏప్రియల్ నుండి రూ.75/-ల పింఛన్, రూ.100/-లుగా పెంచడం జరిగింది. నగరంలో పేద ప్రజల అవసరాల దృష్ట్యా 10,000 మందికి వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

38/393 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

39/394 – ప్రతిపాదన ఆమోదించుచూ తీర్మానించడమైనది.

40/395 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

41/396 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

42/397 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

43/398 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

44/399 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

45/400 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

46/401 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

47/402 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

48/403 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

49/404 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

50/405 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

51/406 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

52/407 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

53/408 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

54/409 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

సభ్యుల ఆమోదముతో సభాధ్యక్షుల వారు సభను
ది.24-11-2005 గురువారము ఉదయము గం.11.00 లకు వాయిదా వేసినారు.

★★★

**ది.23-11-2005 బుధవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశము వాయిదా అనంతరము, ది.24-11-2005 గురువారము ఉదయము గం.11.00 లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్**

సభ్యుల హాజరు

1. శ్రీమతి తాడి శకుంతల,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యన్నారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీమతి అన్నే ప్రసన్న
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి నల్లూరు ఉషారాణి
9. శ్రీమతి కోనేరు రమాదేవి
10. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
11. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
12. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
13. శ్రీమతి కోగంటి విమలకుమారి
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
16. శ్రీ మాగంటి వెంకట నరసింహరావు
17. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
18. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
19. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
20. శ్రీ అడపా శేషగిరి
21. శ్రీ దోనేపూడి కాశీనాథ్
22. శ్రీ కోరాడ రామ్మోహన రావు
23. శ్రీ బుద్దా జగన్నాధం
24. శ్రీ ఖాదర్
25. శ్రీ పత్తి నాగేశ్వర రావు
26. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
27. శ్రీ తాజ్‌నోత్ దాసు
28. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
29. శ్రీమతి కోర్ల సుధారాణి
30. శ్రీ షేక్ కరిముల్లా
31. శ్రీమతి సుఖమంచి శైలజ
32. శ్రీమతి చిలకా సలోమి
33. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
34. శ్రీ బోయ సత్యబాబు
35. శ్రీ మహదేవు అప్పాజీరావు
36. శ్రీమతి మల్లికా బేగం
37. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
38. శ్రీ కునుకు రాజశేఖర్
39. శ్రీమతి వీరమాచినేని లలిత
40. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
41. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
42. శ్రీ సామంతపూడి నరసరాజు
43. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
44. శ్రీ మీసాల రాజేశ్వర రావు
45. శ్రీ దోనేపూడి శంకర్
46. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
47. శ్రీ ఎరుబోతు రమణారావు
48. శ్రీమతి పెన్మత్స దుర్గా భవాని
49. శ్రీ గోగుల రమణారావు
50. శ్రీ చిగురుపాటి బాబూరావు
51. శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి
52. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
53. శ్రీమతి మురిపాల సత్యవతి
54. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

కో-ఆప్టెడ్ సభ్యులు:-

55. శ్రీ కోరాడ విజయ కుమార్
56. శ్రీమతి చలపాటి లలితా దేవి
57. శ్రీమతి కడియం చారమ్మ
58. శ్రీ మునీర్ అహ్మద్

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

59. శ్రీ షేక్ నాసర్‌వలి, యం.ఎల్.ఏ.,
    విజయవాడ పశ్చిమ నియోజకవర్గము.

సభకు మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు అధ్యక్షత వహించిరి.

**55/410** - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**56/411** - ఈ అంశములోని ప్రతిపాదనను టి.డి.పి. సభ్యులు మరియు సి.పి.ఐ.(యం) సభ్యులు వ్యతిరేకించినారు. మిగిలిన హాజరైన సభ్యులు ఏ విధమైన వ్యతిరేకత తెలియజేయనందున ప్రతిపాదన ఆమోదించటమైనది.

57/412 – చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

58/413 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

59/414 – కాలుష్య నివారణ కొరకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుచూ తీర్మానించడమైనది.

60/415 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

61/416 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

62/417 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

63/418 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

64/419 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

65/420 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

66/421 – పార్కు అభివృద్ధి కమిటీ వారి వ్యయముతో మరియు రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ వారి వ్యయముతో రింగ్ వైశాల్యమును పెంచుటకు నిర్ణయించుచూ తీర్మానించడమైనది.

67/422 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

68/423 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

69/424 – నగరములో అన్ని విద్యాలయాలు మరియు ముఖ్యమైన కూడళ్ళలో ''స్పీడ్ బ్రేకర్లు'' వేయవలసినదిగాను మరియు ట్రాఫిక్ రూల్స్ ప్రకారం స్పీడు బ్రేకర్లు వున్న ప్రాంతము వద్ద ముందు జాగ్రత్త బోర్డులు కూడా నెలకొల్పవలసినదిగా తీర్మానించడమైనది.

70/425 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

71/426 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

72/427 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

73/428 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

74/429 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

75/430 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

76/431 – ప్రతిపాదనను ఆమోదించుచూ ట్రాన్స్‌కో వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మాంచడమైనది.

77/432 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

78/433 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**79/434** – ప్రతిపాదన ఆమోదించుచూ తీర్మానించడమైనది.

**80/435** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**81/436** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**82/437** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**83/438** – ప్రతిపాదనలో పొందుపర్చబడిన ప్రత్యేక కమిటీలతోపాటు ప్రజా ఫిర్యాదుల కమిటీని కూడా నియమించుచూ ప్రతిపాదన ఆమోదించుచూ ప్రత్యేక కమిటీ పేర్లను మరియు సభ్యుల పేర్లను ఈ క్రింది విధముగా తెలియజేయుచూ తీర్మానించడమైనది :

**1)** <u>ఆర్థిక, ఆడిట్ కమిటీ</u> :-

**1)** శ్రీ దోనేపూడి శంకర్, **2)** శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **3)** శ్రీ డి.వి.రమణ బాబు, **4)** శ్రీ సిహెచ్.బాబూరావు,
**5)** శ్రీ కె.రాజశేఖర్, **6)** శ్రీ నూకల నాగేశ్వర రావు, **7)** శ్రీ యం.వి.నరసింహ రావు,
**8)** శ్రీ యస్.రామలింగమూర్తి, **9)** శ్రీ ఖాదర్, **10)** శ్రీ బొడ్డు అప్పల నాయుడు, **11)** శ్రీమతి కె.రమాదేవి.

శ్రీమతి సిహెచ్.లలితా దేవి, కో-ఆప్టెడ్ మెంబరు

**2)** <u>సమగ్ర నగరాభివృద్ధి కమిటీ</u> :-

**1)** శ్రీ యస్.కె.కరీముల్లా, **2)** శ్రీమతి కె.శ్రీదేవి, **3)** శ్రీ దాసరి దాస్ ప్రకాష్, **4)** శ్రీ తాజ్‌నోత్ దాస్,
**5)** శ్రీ పి.శివసాయి ప్రసాద్, **6)** శ్రీమతి యం.వెంకట రత్న బిందు, **7)** శ్రీ అడపా శేషగిరి,
**8)** శ్రీమతి చిలకా సలోమి, **9)** శ్రీమతి డి.వెంకట మహాలక్ష్మి **10)** శ్రీమతి వీర్ల వరలక్ష్మి,
**11)** శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్.

శ్రీమతి కడియం చారమ్మ, కో-ఆప్టెడ్ మెంబరు

**3)** <u>మంచినీటి సరఫరా భూగర్భ మురుగునీటి పథకాల కమిటి</u> :-

**1)** శ్రీమతి కె.శ్రీదేవి, **2)** శ్రీ ఇ.అప్పల నాయుడు, **3)** శ్రీ కె.రామ మోహన రావు,
**4)** శ్రీ రామాయణపు శ్రీనివాస రావు, **5)** శ్రీ అడపా శేషగిరి, **6)** శ్రీ సిహెచ్.కృష్ణ కుమార్,
**7)** శ్రీమతి టి.డి.వెంకట నాగలక్ష్మి, **8)** శ్రీమతి పి.లక్ష్మి తులసి, **9)** శ్రీ ఎ.వి.కిరణ్ కుమార్,

శ్రీ మునీర్ అహ్మద్, కో-ఆప్టెడ్ మెంబరు

**4)** <u>విద్య విషయక కమిటి</u> :-

**1)** శ్రీ మతి టి.డి. వెంకట నాగలక్ష్మి, **2)** శ్రీ జి. కోటేశ్వర రావు, **3)** శ్రీమతి కె.సరోజ,
**4)** శ్రీ బి.సత్య బాబు, **5)** శ్రీ యన్.సుబ్బరాజు, **6)** శ్రీ సిహెచ్.కృష్ణ కుమార్,
**7)** శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి, **8)** శ్రీ వి.వరలక్ష్మి, **9)** శ్రీమతి ఎన్.ఉషారాణి,

శ్రీ సంపర రామ మోహన రావు, కో-ఆప్టెడ్ మెంబరు

**5)** <u>పారిశుధ్య, ఆరోగ్య కమిటి</u> :-

**1)** శ్రీమతి కె.సుధారాణి, **2)** శ్రీ డి.రమణ బాబు, **3)** శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **4)** శ్రీమతి కె.సరోజ,
**5)** శ్రీ యం.సుబ్బారావు, **6)** శ్రీ వెంకట సత్యనారాయణ, **7)** శ్రీమతి మల్లికా బేగం, **8)** శ్రీ యస్.కె.కరీముల్లా
**9)** శ్రీమతి ఇద్దిపల్లి శైలజ, **10)** శ్రీ జి.రమణా రావు, **11)** శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్.

శ్రీ మునీర్ అహ్మద్, కో-ఆప్టెడ్ మెంబరు

6) క్రీడలు, ట్రాఫిక్ కమిటి :-

1) శ్రీ కలపాల అంబేద్కర్, 2) శ్రీ దోనేపూడి శంకర్, 3) శ్రీ యం.సుబ్బారావు,
4) శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి, 5) శ్రీమతి అన్నే ప్రసన్న, 6) శ్రీ యస్.నరసరాజు, 7) శ్రీ జి.రమణారావు,
8) శ్రీ యం.అప్పాజీ రావు, 9) శ్రీ బి.సత్యబాబు, 10) శ్రీ డి.కాశీనాథ్, 11) శ్రీ బొడ్డు అప్పలనాయుడు.

శ్రీ కె.విజయకుమార్, కో–ఆప్టెడ్ మెంబరు

7) మురికివాడల అభివృద్ధి కమిటి :-

1) శ్రీ జి.కోటేశ్వర రావు, 2) శ్రీ ఇ.అప్పల నాయుడు, 3) శ్రీ సిహెచ్.బాబూరావు, 4) శ్రీమతి యం.సత్యవతి
5) శ్రీ రామాయణపు శ్రీనివాస్, 6) శ్రీ యన్.సుబ్బరాజు, 7) శ్రీ యం.వి.నరసింహా రావు,
8) శ్రీ యస్.ఫిలిప్స్ గ్రిటన్, 9) శ్రీమతి అఫ్రీన్ సుల్తానా, 10) శ్రీమతి వీరమాచినేని లలిత,
11) శ్రీ వై.రమణా రావు

శ్రీమతి కడియం చారమ్మ, కో–ఆప్టెడ్ మెంబరు

8) మహిళాభ్యుదయ కమిటీ :-

1) శ్రీమతి అఫ్రీన్ సుల్తానా, 2) శ్రీమతి యం.సత్యవతి, 3) శ్రీమతి సిహెచ్.సుభాషిణి, 4) శ్రీ తాజ్‌నోత్‌దాస్,
5) శ్రీమతి అన్నే ప్రసన్న, 6) శ్రీమతి కె.సుధారాణి, 7) శ్రీమతి చిలకా సలోమి, 8) శ్రీమతి పి.లక్ష్మీ తులసి
9) శ్రీమతి యన్.ఉషారాణి, 10) శ్రీమతి కె.విమల కుమారి, 11) శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి.

శ్రీమతి చలపాటి లలితా దేవి, కో–ఆప్టెడ్ మెంబరు

9) రోడ్లు, డ్రైయిన్లు, వంతెనలు, ఫ్లై ఓవర్లు, భవనాల కమిటి :-

1) శ్రీమతి కె.రమాదేవి, 2) శ్రీ నూకల నాగేశ్వర రావు, 3) శ్రీమతి దుర్గా భవాని, 4) శ్రీమతి సిహెచ్.సుభాషిణి
5) శ్రీమతి మల్లికా బేగం, 6) శ్రీ ఎస్.ఫిలిప్స్ గ్రిటన్, 7) శ్రీమతి యం.వెంకట రత్న బిందు,
8) శ్రీ బుద్దా జగన్నాధమ్, 9) శ్రీ పత్తి నాగేశ్వర రావు, 10) శ్రీ శివ సాయి ప్రసాద్, 11) శ్రీ కలపాల అంబేద్కర్

10) లైటింగ్, పార్కుల కమిటి :-

1) శ్రీ ఎ.వి.కిరణ్ కుమార్, 2) శ్రీ దాసరి దాస్ ప్రకాష్, 3) శ్రీ కె.రామ మోహన రావు, 4) శ్రీ యం.అప్పాజీ రావు
5) శ్రీ బి.జగన్నాధమ్, 6) శ్రీ పత్తి నాగేశ్వర రావు, 7) శ్రీమతి శుకమంచి శైలజ (ఇద్దిపల్లి),
8) శ్రీమతి వీరమాచినేని లలిత, 9) శ్రీ యం.రాజేశ్వర రావు, 10) శ్రీ వై.చలపతి రావు.

శ్రీ కోరాడ విజయ కుమార్, కో– ఆప్టెడ్ మెంబరు

11) ప్రజా ఫిర్యాదుల కమిటి :-

1) శ్రీ డి.కాశీనాద్, 2) శ్రీ వై. చలపతి రావు, 3) శ్రీ ఎస్.రామలింగ మూర్తి, 4) శ్రీమతి పి.దుర్గా భవాని,
5) శ్రీ కె.రాజశేఖర్, 6) శ్రీ యస్.నరసరాజు, 7) శ్రీ వెంకట సత్యన్నారాయణ, 8) శ్రీ యం.రాజేశ్వర రావు,
9) శ్రీ వై.రమణా రావు, 10) శ్రీ ఖాదర్, 11) శ్రీమతి కె.విమల కుమారి

శ్రీ సంపర రామ మోహన రావు, కో–ఆప్టెడ్ మెంబరు

**84/439** – ప్రతిపాదన ఆమోదించుచూ తీర్మానించడమైనది.

**85/440** – ప్రతిపాదన అస్తవ్యస్తముగా వుండుట వలన సరియగు విధంగా రానున్న కౌన్సిల్ సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**86/441** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**87/442** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**88/443** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**89/444** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**90/445** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**91/446** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**92/447** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**93/448** – సదరు ప్రతిపాదనకు అనుకూలాలముగా **83/438** అంశములో ''ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ''ని నియమించుటకు ఏర్పాట్లు చేయుటకు తీర్మానించడమైనది.

**94/449** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**95/450** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**96/451** – జి.ఓ. నెం.**331**, తేది: **1-7-03**న గల ప్రభుత్వ ఉత్తర్వులను అమలుపర్చవలసినదిగా తీర్మానించడమైనది.

**97/452** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**98/453** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**99/454** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**100/455** – సర్కిల్-**3** పటమట ఏరియాలో వున్నటువంటి ''మెటర్నిటీ హాస్పిటల్''లో లేడీ డాక్టరు మరియు తగు సిబ్బందిని నియమించుటకు కమీషనర్ గారిని చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**101/456** – ఆమోదించుచూ ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**102/457** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**103/458** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**104/459** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**105/460** – పార్కు అభివృద్ధి కమిటీ వారి వ్యయముతో రింగ్ వైశాల్యమును పెంచుటకు నిర్ణయించుచూ తీర్మానించడమైనది.

**106/461** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**107/462** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**108/463** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**109/464** – నిబంధనలు ప్రకారం తగు చర్యలు తీసుకొనుటకు తీర్మానించడమైనది.

110/465 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

111/466 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

112/467 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

113/468 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
114/469 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

115/470 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

116/471 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
117/472 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
118/473 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
119/474 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
120/475 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
121/476 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
122/477 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
123/478 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
124/479 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
125/480 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
126/481 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
127/482 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

128/483 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
129/484 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

130/485 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
131/486 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
132/487 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

133/488 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
134/489 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
135/490 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
136/491 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
137/492 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
138/493 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
139/494 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
140/495 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
141/496 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
142/497 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

143/498 – ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

144/499 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**145/500** – గత కౌన్సిల్ సమావేశములో డ్రైయినేజి శుభ్రం చేయుటకు యంత్రములు కొనుటకు తీర్మానము చేయుట జరిగినది. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**146/501** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**147/502** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**148/503** – ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**149/504** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**150/505** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**151/506** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**152/507** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**153/508** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**154/509** – జిమ్ ఏర్పాటు నిమిత్తం ఆఫీసు రిమార్కులు కోరుచూ పార్కు అభివృద్ధికి తక్షణమే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**155/510** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**156/511** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**157/512** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**158/513** – ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**159/514** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
**160/515** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
**161/516** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
**162/517** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**163/518** – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీకి రిఫర్ చేయుచూ తీర్మానించడమైనది.

**164/519** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**165/520** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**166/521** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**167/522** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
**168/523** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**169/524** – అవసరమైన చోట యూరినల్స్ నిర్మించవలసినదిగా తీర్మానించడమైనది.

**170/525** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**171/526** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**172/527** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**173/528** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**174/529** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**175/530** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**176/531** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**177/532** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**178/533** – కమీషనరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**179/534** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**180/535** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**181/536** – ఇది మొదటి తప్పుగా భావించుచూ ఆఫీసు విధించిన శిక్ష (వార్షిక ఇంక్రిమెంటు నిలుపుదల) ను రద్దుచేయుచూ తీర్మానించడమైనది.

**182/537** – రికార్డు చేయుచూ, వెంటనే అమలుపర్చుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**183/538** – రికార్డు చేయుచూ, వెంటనే అమలుపర్చుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**184/539** – ఆఫీసు సూచనను ఆమోదించడమైనది.

మేయరు గారి ప్రకటనతో సమావేశము ముగిసినది.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.